

APTEL/26/A4813

# శ్రీ వార్త

జాతీయ తెలుగు దినపత్రిక

కొత్త ఆలోచన.. కొత్త వార్త




సంపుటి : 01 సంచిక :85 ఎడిటర్.: కూరేటి సతీష్ పేజిలు : 08, వెల రూ. 2రూ/ శుక్రవారం - 02 - అక్టోంబర్ - 2026

Published From : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad




## లోకేశ్‌పై రాజ్‌దీప్ సర్దేశాయ్ ప్రశంసలు.. ఇతర నేతలు ఆదర్శంగా తీసుకోవాలని సూచన

- కొచ్చిలో జరిగిన ఓ కార్యక్రమంలో లోకేశ్‌ను ఇంటర్వ్యూ చేసిన రాజ్‌దీప్
- స్క్రిప్ట్ లేకుండా కఠిన ప్రశ్నలకు సూటిగా బదులిచ్చారని కొనియాడిన వైనం

# బీసీలకు అండగా నిలిచేది కూటమి ప్రభుత్వమే

## స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లపై హైకోర్టు

- ★ రేపల్లె ప్రజావేదిక సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టత
- ★ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ రేపే సుప్రీంకోర్టులో అప్పీలుకు వెళ్తున్నట్లు వెల్లడి
- ★ బాపట్ల జిల్లాలో సూర్యలంక బీచ్‌ను గోవా తరహాలో అంతర్జాతీయ పర్యాటక ల్యాండ్‌మార్క్‌గా అభివృద్ధి చేస్తామని ప్రకటన





- ★ రాష్ట్రంలో రూ. 1 లక్ష కోట్లతో రాయలసీమతో పాటు ప్రకాశం జిల్లాను కలుపుకుని గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు శ్రీకారం

బాపట్ల జిల్లా రేపల్లె: బీసీలకు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా అండగా నిలిచింది... నిలిచేది తామేనని ముఖ్యమమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. బీసీలకు చేయూతను అందించే విషయంలో ఎక్కడా రాజీ పడబోమని తేల్చి చెప్పారు. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు తీర్పును మిగతా 2 లో

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34% రిజర్వేషన్లు కల్పించే జీవోల రద్దు




- ఏపీ స్థానిక ఎన్నికలపై హైకోర్టు కీలక తీర్పు.. 34% బీసీ రిజర్వేషన్లు రద్దు!
- మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించరాదని హైకోర్టు స్పష్టీకరణ
- ఆరు వారాల్లోగా ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని ప్రభుత్వానికి ఆదేశం
- వార్డుల పునర్విభజన, ఇతర అంశాలపై దాఖలైన పిటిషన్లను కొట్టివేసిన ధర్మాసనం

అమరావతి: ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై నెలకొన్న ఉత్కంఠకు తెరదించుతూ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన

## మమతా వర్గానికి సుప్రీంలో చుక్కెదురు...

## రూ.804 కోట్ల ఖాతాలపై పిటిషన్ కొట్టివేత

ఢిల్లీ: పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ వర్గానికి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. స్తంభింపజేసిన నాలుగు బ్యాంకు ఖాతాలను వినియోగించుకునేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం గురువారం తోసిపుచ్చింది. ఈ ఖాతాల్లో సుమారు మిగతా 2 లో




## ఆపరేషన్ త్రిశూల్' ప్రదర్శన స్టాల్‌ను పరిశీలించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

- జిల్లాలో గంజాయి కట్టడికి 661 ఈగిల్ క్లబ్‌ల ఏర్పాటు, 287 కిలోల గంజాయి సీజ్ చేసినట్లు వెల్లడించిన
- జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్
- మహిళలపై నేరాలు 22.55%, పోక్సో కేసులు 50%, హెల్మెట్
- నిబంధనలతో రోడ్డు ప్రమాద మరణాలు 12% మేర తగ్గింపు
- బాపట్ల పోలీస్ శాఖ చేపట్టిన వినూత్న చర్యలు, '

# విధ్వంసమైన తెలంగాణను వికాసం వైపు నడిపిస్తున్నాం

- వస్త్ర పరిశ్రమకు సిరిసిల్ల అడ్డా
- అగ్గిపెట్టెలో చీరను మడతపెట్టే నైపుణ్యం ఇక్కడి నేత కార్మికుల ప్రత్యేకత
- "మనిషి నాగరికత వస్త్రంతో ప్రారంభమైంది
- ప్రమాదవశాత్తు కార్మికులు ఎవరైనా మరణిస్తే వారి కుటుంబాలను ఆదుకోవడానికి రూ. 5 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించే ప్రత్యేక విధానం అమలు చేస్తున్నాం



హైదరాబాద్: ఒకవైపు సంక్షేమ పథకాలు, మరోవైపు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ విధ్వంసమైన తెలంగాణను వికాసం వైపు నడిపిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజాపాలన -- ప్రగతి బాట కార్యక్రమంలో భాగంగా మిగతా 2 లో

# లక్షలాది యువత ఆకాంక్షలకు ప్రతీక యూపీఎస్సీ: ప్రధాని మోదీ

## యూపీఎస్సీ శతాబ్ది ఉత్సవాల్లో పాల్గొన్న ప్రధాని నరేంద్ర మోదీ

- స్మారక నాణెం, పోస్టల్ స్టాంప్‌ను ఆవిష్కరించిన ప్రధాని
- లక్షలాది మంది యువత ఆశయాలకు యూపీఎస్సీ ప్రతీక అని వ్యాఖ్య
- సర్దార్ పటేల్, నేతాజీ సుభాష్ చంద్రబోస్ సేవలను స్మరించుకున్న ప్రధాని
- భారత పైలట్ స్మిత్ ధైర్యాన్ని కొనియాడిన మోదీ



ఢిల్లీ: యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) వందేళ్ల ప్రస్థానం లక్షలాది మంది యువత ఆకాంక్షలకు, దేశ ప్రజల నమ్మకానికి ప్రతీక అని ప్రధాని నరేంద్ర మోదీ కొనియాడారు. గురువారం ఢిల్లీలోని మిగతా 2 లో




## మా ఆస్తులు.. మీ ఆస్తులు.. విచారణకు సిద్ధమా?: సీఎం రేవంత్‌కు కేటీఆర్ సవాల్!

- రేవంత్‌కు కేటీఆర్ బహిరంగ సవాల్
- రెండు కుటుంబాల ఆస్తులపై విచారణకు డిమాండ్
- సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని కోరిన కేటీఆర్
- తప్పు తేలితే శిక్షకు సిద్ధమన్న కేటీఆర్
- ప్రభుత్వ హామీలపై పోరాటం కొనసాగిస్తామన్న కేటీఆర్

# ప్రజలు ఇచ్చిన అధికారాన్ని బాధ్యతగా తీసుకుని పనిచేస్తున్నాం

## ప్రతి నెలా నాలుగు సార్లు ప్రజల ముందుకు వస్తున్నాం

- ★ "చీఫ్ మినిస్టర్ అంటే కామన్ మ్యాన్ అని నేను విశ్వసిస్తున్నా
- ★ గత పాలకులు సృష్టించిన భూ వివాదాలను పరిష్కరిస్తూ ముందుకు వెళ్తున్నాం
- ★ సంకల్పంతో ఒక్కో మెట్టూ ఎక్కుతూ ఒక్కో ఇటుకా పేరుస్తూ రాష్ట్ర పునర్నిర్మాణం చేస్తున్నాం
- ★ ల్లఒకటో తేదీన పింఛన్ల పంపిణీ, 9న మీ భూమి-మీ హక్కు, ప్రతి మూడో శనివారం స్వచ్ఛాంధ్ర, నాలుగో శనివారం సంజీవని కార్యక్రమం



రేపల్లె: పేదలకు న్యాయం చేయాలనే బాధ్యతతో పనిచేస్తున్నామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ప్రతి నెలా నాలుగు సార్లు ప్రజల ముందుకు వస్తున్నామని చెప్పారు. ఒకటో తేదీన పింఛన్ల పంపిణీ, 9న మీ భూమి-మీ హక్కు, ప్రతి మూడో శనివారం స్వచ్ఛాంధ్ర, నాలుగో శనివారం మిగతా 2 లో

## బీఆర్ఎస్‌తో బీజేపీ పొత్తు పెట్టుకోబోదని స్పష్టం చేసిన కిషన్ రెడ్డి




- ఓటమి భయంతోనే కాంగ్రెస్ ఈసీపై దాడి చేస్తోందని ఆరోపణ
- హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా సీఎం రేవంత్ వ్యాఖ్యలు
- కాంగ్రెస్ దొంగ ఓట్లను చేర్పించే ప్రయత్నం చేస్తోందని విమర్శ
- బీఆర్ఎస్‌తో పొత్తు, ఖైరతాబాద్‌లో బీజేపీ పోటీపై కిషన్ రెడ్డి ఏమన్నారంటే?

హైదరాబాద్: ఖైరతాబాద్ లో బీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకునే ప్రసక్తే లేదని కేంద్ర మంత్రి, తెలంగాణ బీజేపీ నాయకుడు జి. కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ రాజకీయాల్లో ఈ పొత్తుపై జరుగుతున్న ఊహాగానాలకు ఆయన తెరదించారు. ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో గత ఎన్నికల్లో స్వల్ప తేడాతో ఓటమి పాలయ్యామని,

# చేనేత వైభవానికి 'చేనేత బజారు' చేయూత క్రాఫ్ట్స్ కౌన్సిల్ సేవలు అభినందనీయంలి

సంస్కృతి, వారసత్వ సంపద పరిరక్షణకు కృషి....జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ






విజయవాడ శ్రీ వార్త న్యూస్ రాష్ట్ర చేనేత, హస్తకళల వైభవాన్ని ముందుకు తీసుకెళ్లడంతో పాటు నేత కార్మికులు, కళాకారులను ప్రోత్సహించే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ క్రాఫ్ట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.విజయవాడలోని పీవీపీ స్క్వేర్ మాల్‌లో క్రాఫ్ట్స్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (సీసీఏపీ) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చేనేత బజారును గురువారం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.. ఆయన సతీమణితో పాటు సీసీఏపీ కార్యదర్శి ఎస్.రంజన, వైస్ ఛైర్‌పర్సన్ బి.సుజాత తదితరులతో కలిసి ప్రారంభించారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని అక్టోబర్ 1 నుంచి 4వ తేదీ వరకు ఉదయం 9.30 గంటల నుంచి రాత్రి 8.30 గంటల వరకు ఈ బజారు నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చేనేత, హస్తకళలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, ముఖ్యంగా యువతలో చేనేత, హస్తకళలపై అవగాహన పెంచి, మన సంప్రదాయ కళలను భావితరాలకు అందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. చేతివృత్తులు, చేనేత వస్త్రాల సుస్థిర అభివృద్ధి కోసం ఎలాంటి లాభాపేక్షా లేకుండా క్రాఫ్ట్స్ కౌన్సిల్ కృషిచేస్తోందన్నారు. చేనేత కార్మికులు, హస్తకళాకారుల సంక్షేమం, డిజైన్ అభివృద్ధి, శిక్షణ, మార్కెటింగ్ తదితరాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. వెంకటగిరి, పొందూరు, పెడన తదితర ప్రాంతాల చేనేత వస్త్రాలతో పాటు సంప్రదాయ కళాకృతులను ప్రత్యేక కార్యక్రమాల ద్వారా ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. చేనేత, హస్తకళల పరిరక్షణ, ప్రోత్సాహానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. త్వరలో విజయవాడలో జాతీయ సరస్ అజీవిక మేళా జరగనుందని వెల్లడించారు. కొండపల్లి, ఏటికొప్పాక వంటి అపురూప కళా సంపద పరిరక్షణకూ విశేష కృషిచేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు చేనేత బజారును సందర్శించి చేనేత వస్త్రాలు, హస్తకళా ఉత్పత్తులను కొనుగోలు చేయడం ద్వారా నేత కార్మికులు, కళాకారులకు చేయూతనివ్వాలని కోరారు. కార్యక్రమంలో సీసీఏపీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సామాజిక భద్రతకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ





విజయవాడ శ్రీ వార్త న్యూస్ స్వర్ణాంధ్ర ఏ 2047 లక్ష్యాల సాధనకు అనుగుణంగా పేదలకు సామాజిక భద్రత కల్పించేందుకు, పేదరిక నిర్మూలనకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల ఫలాలను అర్హుల ఇంటివద్దకే అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.గురువారం విజయవాడ అర్బన్, మధురానగర్ లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ పాల్గొన్నారు. లబ్ధిదారులతో మాట్లాడి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్న తీరుపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పారదర్శకంగా,ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధిపొందుతున్న వారు వాటిని సద్వినియోగం చేసుకుని తమ కుటుంబాల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. జిల్లాలో 2,23,883 మంది లబ్ధిదారులకు రూ. 86.59 కోట్లు మేర పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. వయోవృద్ధులు,విభిన్న ప్రతిభావంతులు, ఇతర లబ్ధిదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బంది ఇంటిదగ్గరే పెన్షన్లు అందిస్తున్నట్లు వివరించారు. పంపిణీ సమయంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మగాంధీ ఆశయ సాధన కోసం కృషి చేస్తాం..... లేడి యాంప్తుల్ కళాశాల విద్యార్థినిలు




మచిలీపట్నం శ్రీవార్త న్యూస్ అహింసా వాదం సత్యమేవ జయతే నినాదాలతో భారతదేశ స్వతంత్రాన్ని తీసుకువచ్చిన పూజ్య బాబూజీ మహాత్మా గాంధీ ఆశయ సాధన కోసం కృషి చేస్తామని లేడీ యాంప్తిల్ ప్రభుత్వ బాలికల కళాశాల అధ్యాపకులు విద్యార్థినిలు సామూహిక ప్రతిజ్ఞ చేశారు.గాంధీ జయంతి పురస్కరించుకుని గురువారం కళాశాల ప్రాంగణంలో కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి పురస్కరించుకుని కార్యక్రమం ఏర్పాటు చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ పీ లక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులు,న్యాయవాది లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ, మహాత్మా గాంధీ ఉప్పు సత్యాగ్రహం లో మచిలీపట్నం పక్కన ఉన్న చిన్నాపురం గ్రామం కీలకపాత్ర వహించిందని అన్నారు. ఉప్పు సత్యాగ్రహం లో ఆనాటి చిన్నాపురం గ్రామస్తులు తమ ఒంటిమీద బంగారాన్ని స్వాతంత్ర ఉద్యమానికి అందించి స్ఫూర్తిని ఇచ్చారని అన్నారు. గాంధీజీ ఆంధ్ర జాతీయ కళాశాలను సందర్శించి మచిలీపట్నంలో పుట్టిన భోగారాజు పట్టాభి సీతారామయ్యను ఆల్ ఇండియా కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎంపిక




చేయడం మచిలీపట్నానికే గర్వకారణం అని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ పి.లక్ష్మి మాట్లాడుతూ గాంధీ సాధారణ జీవితం నేటి యువతరానికి ఆదర్శప్రాయంగా ఉండాలని, సత్యం పలకటం, తోటి వారిని ప్రేమించడం, ఇతరులకు హాని చేయకుండా ఉండటం వంటి మంచి లక్షణాలను అలవర్చుకోవాలని అన్నారు.ఎం సి పి ఎల్ డైరెక్టర్ కొల్లు జ్ఞాన సాయి మాట్లాడుతూ నీతి నిజాయితీతో స్వాతంత్ర సంగ్రామంలో తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయులలో గాంధీజీ అగ్రస్థానంలో ఉన్నారని అన్నారు. గాంధీజీ త్యాగనిరతి నేటి స్వాతంత్ర ఫలాలను మనం అనుభవిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి లంకిశెట్టి హరినాథ్ బాబు,. అధ్యాపకురాలు విజయశ్రీ, మున్వర్, సురేష్ ఇతర అధ్యాపకులు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు

# రాష్ట్ర స్థాయిలో స్వచ్ఛ అవార్డు - కృష్ణా జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయానికి ప్రథమ స్థానం

నేడే ముఖ్యమంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకోనున్న డా. జె. అరుణ




మచిలీపట్నం శ్రీవార్త న్యూస్ స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతి ఏటా అక్టోబర్ 2 స్వచ్ఛ దివస్ సందర్భంగా ఇచ్చే స్వచ్ఛ అవార్డులలో రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానాన్ని కృష్ణాజిల్లా ప్రజా పరిషత్ కార్యాలయము, కైవసం చేసుకుంది.29 కేటగిరీల్లో రాష్ట్ర, జిల్లా స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ అవార్డులు ఎంపిక చేయగా, స్వచ్ఛ ప్రభుత్వ కార్యాలయముల కేటగిరీలో జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధించింది.

### డా.జె.అరుణ కృషితో రూపురేఖలు మారిన కార్యాలయం:

ముఖ్య కార్యనిర్వహణాధికారి డా. జె. అరుణ బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి కార్యాలయ రూపురేఖలు, పరిపాలనలో సమూల మార్పులు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన అనతి కాలంలోనే ఐ ఎస్ ఓ 9001-2015 సర్టిఫికేట్ సాధించి రాష్ట్ర స్థాయి అధికారుల మన్ననలు పొందారు.మహిళా సిబ్బందికి విశ్రాంతి భవనం, శానిటరీ న్యాప్‌కిన్స్ శాస్త్రీయ పద్ధతిలో డిస్పోజల్ చేయుటకు ఇన్సినేటర్, ఉద్యోగుల పిల్లలకు ఏసీ చైల్డ్ కేర్ సెంటర్, ప్లాస్టిక్ సీసాలకు బదులుగా స్టీలు గ్లాస్, గాజు సీసాలు, తడి చెత్త, పొడి చెత్త వేరు చేస్తూ ప్రత్యేక బిన్ ల ఏర్పాటు చేశారు.పచ్చదనం-పరిశుభ్రతలో భాగంగా కార్యాలయ ఆవరణలో కొబ్బరి, మామిడి మొక్కలు నాటుట, ఉద్యోగుల ఆరోగ్యం కోసం వాకింగ్ ట్రాక్, యోగా హాల్, పారదర్శక పాలన కోసం ఈ-ఆఫీస్ విధానం పూర్తి స్థాయిలో అమలు, ఫిర్యాదు పెట్టె, ఆదాయం పెంపునకు ఆక్రమణకు గురైన ఆస్తుల గుర్తింపు, షాపింగ్ కాంప్లెక్స్ లు, పెట్రోల్ బంకుల ఏర్పాటుకు ప్రతిపాదనలు, మామిడి, కొబ్బరి తోటల పెంపకం వంటి వినూత్న కార్యక్రమాలతో రాష్ట్రానికే ఆదర్శంగా తీర్చిదిద్దారు.

### అక్టోబర్ 2న అవార్డు ప్రదానం:

నేడే ఈ అవార్డును ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా డా. జె. అరుణ అందుకోనున్న సందర్భంలో జిల్లా స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, శాసన సభ్యులు అభినందనలు తెలియజేశారు.

# కృష్ణాజిల్లా అండర్-19 లాన్ టెన్నిస్ లో ప్రథమ స్థానం

రాష్ట్ర స్థాయికి శశాంక్



మచిలీపట్నం శ్రీవార్త న్యూస్ కృష్ణాజిల్లా స్థాయి అండర్-19 లాన్ టెన్నిస్ పోటీలలో మచిలీపట్నం శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థి కునపరెడ్డి నాగ హరీ శశాంక్ ప్రథమ స్థానం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు.9వ తరగతి - ఏ సెక్షన్ చదువుతున్న శశాంక్ సాధించిన విజయం పట్ల పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది.ప్రతిభ, కృషి గర్వకారణం:ఈ సందర్భంగా యాజమాన్యం మాట్లాడుతూ, శశాంక్ ప్రతిభ, కృషి, పట్టుదల తమకు ఎంతో గర్వకారణమని, రాష్ట్ర స్థాయిలో కూడా అద్భుతమైన ప్రతిభ కనబరిచి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నామని తెలిపారు.విద్యార్థి భవిష్యత్ విజయాలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# మాదక ద్రవ్యాలు, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన ..ఎస్పీ విద్యాసాగర్ నాయుడు




మచిలీపట్నం,శ్రీవార్త న్యూస్.. మాదక ద్రవ్యాల నిర్మూలన, సైబర్ భద్రత, మహిళల రక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని కృష్ణా జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు సూచించారు.ఎస్పీ ఆదేశాల మేరకు గురువారం మచిలీపట్నం ప్రభుత్వ వైద్య కళాశాలలో పోలీస్ మరియు ఈగల్ టీం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.బ్రేక్ ది సైలెన్స్ - 1972 కు సమాచారం ఇవ్వండి:కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ వీవీ నాయుడు, బందరు డీఎస్పీ ఏ. శ్రీనివాసరావు, మహిళా పోలీస్ స్టేషన్ సీఐ వీ. వేంకటేశ్వరరావు, నోడల్ ఆఫీసర్ సీఐ సీహెచ్. వేంకటేశ్వరరావు, ఈగల్ ఆర్ఎస్ఐ పీ. రాంబాబు, సీనియర్ న్యాయవాది ముసలయ్య, బందరు తాలూకా ఎస్ఐ రమేష్, శక్తి టీం సిబ్బంది, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ. రేణుకాదేవి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా



ఎన్డీపీఎస్ యాక్ట్ -1985 ప్రకారం మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా, విక్రయాలకు సంబంధించిన చట్టపరమైన పరిణామాలను వివరించారు. డ్రగ్స్ సమస్యలను దాచిపెట్టకుండా .బ్రేక్ ద సైలెన్స్, అనే సందేశాన్ని అడిషనల్ ఎస్పీ తెలియజేశారు.ఆన్ లైన్ మోసాలు, ఓటీపీ మోసాలు, సోషల్ మీడియా దుర్వినియోగంపై అప్రమత్తంగా ఉండాలని, సైబర్ మోసాలకు గురైతే 1930 హెల్ప్ లైన్ ను సంప్రదించాలని సూచించారు. మహిళల భద్రత, పోక్సో చట్టం, 112, మహిళా హెల్ప్ లైన్ 181 గురించి అవగాహన కల్పించారు. డ్రగ్స్ సమాచారం తెలిస్తే ఈగల్ టోల్ ఫ్రీ నంబర్ 1972 కు తెలియజేయాలని సూచించారు."డ్రగ్స్ కు నో చెప్పండి - జీవితానికి ఎస్ చెప్పండి" అనే నినాదంతో యువత డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# నియోజకవర్గంలో దళారులను ప్రోత్సహించేది లేదు- ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్

-సంక్షేమ పథకాలు సమర్ధవంతంగా అమలు చేస్తున్నాం

-సంక్షేమానికి తోడు ఆర్థికంగా బలపడేందుకు అనువైన ప్రోత్సాహం అందిస్తాంలి

-గత పాలనలో శ్రీకాకుళం పూర్తిగా నష్టపోయింది. ప్రభుత్వ భవనాల నిర్మాణం అసంపూర్తిగా మారింది-అర్హులైన పేదలకు నివాసయోగ్యం కాని స్థలాలు చూపించారు-లే-అవుట్ల మెరక పేరుతో విపరీతమైన మట్టి దోపిడీకి పాల్పడ్డారు-జగనన్న కాలనీల పేరుతో విపరీతమైన దోపిడీకి పాల్పడ్డారు

-దోపిడికి పాల్పడిన నాయకులు బాగానే ఉన్నారు-అధికారులు బలయ్యారు-అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్





ఘంటసాల, శ్రీవార్త న్యూస్ : నియోజకవర్గంలో దళారులను ప్రోత్సహించేది లేదని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ స్పష్టం చేశారు. ఉద్యోగాలు, పింఛన్లు, ప్రభుత్వం ద్వారా అయాచిత లబ్ధి ఇప్పిస్తామని చెప్పే దళారుల మాటలు నమ్మవద్దని పిలుపునిచ్చారు. గురువారం ఘంటసాల మండలం శ్రీకాకుళం స్వర్ణ గ్రామ పంచాయతీ కార్యాలయంలో పేదల సేవలో 2.0 అభివృద్ధి సంక్షేమం ప్రజల భాగస్వామ్యం గ్రామసభ నిర్వహించారు. ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ పేద ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు కూటమి ప్రభుత్వం సంక్షేమ పరిపాలన అందిస్తోందన్నారు. కూటమి ప్రభుత్వంలో పల్లె పండుగ పేరుతో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక శ్రద్ధతో రూ.పదివేల కోట్లతో గత రెండేళ్లలో సిమెంట్ రోడ్లు, తారు రోడ్లు పెద్ద ఎత్తున నిర్మించారన్నారు. ఈ గ్రామంలో ఇప్పటికే రూ.48 లక్షలతో సీసీ రోడ్లు, సూరపనేనివారిపాలెం గ్రామంలో పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మించామన్నారు. తాజాగా పల్లె పండుగ మూడో విడత అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు. సూరపనేనివారిపాలెం గ్రామానికి నూతన ప్రధాన రహదారి నిర్మించేందుకు రూ.3.20 కోట్లు మంజూరుకు ప్రభుత్వానికి ప్రతిపాదన పంపినట్లు తెలిపారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ విద్యార్థినులు రైతులకు ఎల్-నీనో నేపథ్యంలో పాటించవలసిన జాగ్రత్తలు ప్రయోగాత్మకంగా వివరించారు. పొగాకు కషాయం, తయారీ ప్రయోజనాలు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు లబ్ధిదారులకు అందించారు. సమావేశంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు, తహసీల్దార్ విజయ ప్రసాద్, ఎంపీడీఓ సుబ్బారావు, ఎంఈఓ మోమిన్, ఏఓ డీ.అనూష, హెచ్ఓ రమేష్, డిప్యూటీ ఎంపీడీఓ కే.వెంకటేశ్వరరావు, గ్రామ ప్రత్యేక అధికారి యార్లగడ్డ శివ రామ ప్రసాద్, మాజీ సర్పంచ్ ముప్పనేని రవిప్రసాద్, ఎస్ఐ వేమన చందన, పంచాయతీ కార్యదర్శి నాగ నాంచారమ్మ, వివిధ శాఖల అధికారులు, నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

# బీసీలంటే ఎందుకంత కక్ష జగన్ రెడ్డీ? -

మంత్రి కొల్లు రవీంద్ర ఫైర్



కృష్ణాజిల్లా శ్రీ వార్త న్యూస్..బలహీన వర్గాల రిజర్వేషన్ల విషయంలో జరిగిన పరిణామాలు దురదృష్టకరమని, జగన్ రెడ్డి కుట్రల కారణంగానే రిజర్వేషన్ ఇబ్బందులు తలెత్తాయని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర ఆరోపించారు.అమరావతిలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు.గతంలో స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు అమలు చేసిన ఘనత ఎన్టీఆర్‌కు, వాటిని 34%కి పెంచి చట్టబద్ధత కల్పించిన ఘనత చంద్రబాబుకు దక్కుతుందన్నారు.2019లో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి బీసీ నాయకత్వాన్ని అణచివేయాలని కుట్రలు చేశారని, బీసీ నేతలపై కేసులు పెట్టి, రిజర్వేషన్లను 34% నుంచి 24%కి తగ్గించి రాజకీయ ప్రాతినిధ్యం లేకుండా చేశారని విమర్శించారు. కోర్టులో సరైన వాదనలు వినిపించకుండా మోసం చేశారన్నారు.కూటమి ప్రభుత్వం అసెంబ్లీలో రిజర్వేషన్ల అంశాన్ని ఆమోదించేందుకు ముందుకు వస్తే, మళ్లీ కోర్టులో కేసు వేయించి 34% రిజర్వేషన్లు కొట్టివేయించారని ఆవేదన వ్యక్తం చేశారు."బీసీలంటే జగన్ రెడ్డికి ఎందుకంత కక్ష? ఎన్ని కుట్రలు చేసినా బీసీ హక్కులను పోరాడి సాధిస్తాం. అవసరమైతే సుప్రీంకోర్టుకు వెళ్తాం" అని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్ర జనాభాలో 52% ఉన్న బీసీలకు న్యాయం జరిగేలా కూటమి ప్రభుత్వం న్యాయపోరాటం కొనసాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచె నాని, కాగిత గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన విక్కుర్తి మర్యాదపూర్వకంగా చంద్రబాబును కలిసిన విక్కుర్తి



అవనిగడ్డ అక్టోబర్ 1 శ్రీ వార్త రేపల్లె నియోజకవర్గ పర్యటనకు గురువారం విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ విక్కుర్తి శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిని కలిసి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు.విక్కుర్తి శ్రీనివాసరావుతో పాటు ఆయన సోదరుడి తనయుడు విక్కుర్తి రాఘవ నాయుడు ఉన్నారు.

APTEL/26/A4613
శ్రీ వార్త
జాతీయ తెలుగు దినపత్రిక
కొత్త ఆలోచన.. కొత్త వార్త
శుక్రవారం - 02 - అక్టోంబర్ - 2026

# అంతర్జాతీయ వేదికపై మరోసారి.. అరుదైన ఘనత సాధించిన రష్మిక!



పేరుకే కన్నడ బ్యూటీ.. నేడు టాలీవుడ్ స్టార్ హీరోయిన్గా భారీ పాపులారిటీ సొంతం చేసుకున్న రష్మిక మందన్న గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు.. అందం అభినయంతో కాదు నటనతో ఊహించని ఇమేజ్ సొంతం చేసుకుంది ఈ చిన్నది.. నేడు పాన్ ఇండియా స్టార్ హీరోయిన్గా చలామణి అవుతున్న ఈమె.. గత మూడు సంవత్సరాలుగా వరుస చిత్రాలతో.. ఊహించని విజయాలతో.. బాక్సాఫీస్ కలెక్షన్స్ తో స్టార్ హీరోల రికార్డులను కూడా బ్రేక్ చేస్తోంది అనడంలో సందేహం లేదు.

## అంతర్జాతీయ వేదికపై రెండవసారి..

పుష్ప, పుష్ప 2, యానిమల్, ఛావా, సికందర్ , ది గర్ల్ ఫ్రెండ్, కుబేర ఇలా వరుస పెట్టి సినిమాలు చేస్తూ బాక్సాఫీస్ వద్ద భారీ కలెక్షన్స్ వసూలు చేస్తూ.. బాక్సాఫీస్ క్వీన్ గా పేరు సొంతం చేసుకుంది రష్మిక మందన్న . ఇదిలా ఉండగా అటు కెరియర్ పరంగా బిజీగా మారిన ఈమె.. ఇటు వ్యక్తిగతంగా తన ప్రాణ స్నేహితుడైన విజయ్ దేవరకొండ తో ఏడడుగులు కూడా వేసింది. ఇక ఇప్పుడు వివాహితగా మారిన తర్వాత తన భర్త విజయ్ దేవరకొండ తో కలిసి చేస్తున్న తొలి చిత్రం రణబాలి. ఇప్పటికే ఈ సినిమాలోని రాయలసీమ ప్రాంతానికి సంబంధించి షూటింగ్ షెడ్యూల్ ను పూర్తి చేసుకున్నారు. మరొకవైపు మైసా అనే సినిమాలో కూడా నటిస్తోంది రష్మిక . ఇలా కెరియర్ పరంగా వరుస చిత్రాలతో బిజీగా మారిన ఈమె తాజాగా మరోసారి అంతర్జాతీయ వేదికపై కనిపించనుంది. అంతేకాదు ఈ అరుదైన అవకాశాన్ని అందుకున్న మొట్టమొదటి భారతీయ సినీ నటిగా పేరు కూడా సొంతం చేసుకుంది రష్మిక.

## ఇండియా స్వీట్ హార్ట్ గా రష్మిక..

పూర్తి వివరాల్లోకి వెళితే.. జపాన్ లోని టోక్యోలో మే 23వ తేదీన జరగనున్న " క్రంచీరోల్ యానిమే అవార్డ్స్ 2026"లో రష్మిక ప్రజెంటర్ గా వ్యవహరించబోతోంది. ఈ ప్రతిష్టాత్మక వేదికపై ఈమె రెండవసారి కనిపించడం గమనార్హం.. 2024 లోనే ఈమె ఈ అవార్డ్స్ వేడుకల్లో ప్రజెంటర్ గా సందడి చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు మరొకసారి ఈ అవకాశం అందుకోవడంతో అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాదు ఈ ప్రతిష్టాత్మక వేదికపై వరుసగా రెండుసార్లు అవార్డులు అందజేస్తున్న తొలి భారతీయ నటిగా రష్మిక చరిత్ర సృష్టించింది. పైగా పుష్ప సినిమాతో జపాన్ లో భారీ క్రేజ్ సంపాదించుకున్న ఈమెను క్రంచీరోల్ సంస్థ "ఇండియా స్వీట్ హార్ట్" గా అభివర్ణించింది.

## పుష్ప మూవీ తోనే సాధ్యం..

ఇకపోతే ఈ క్రెడిట్ మొత్తం పుష్ప సినిమాకే లభిస్తుందని అభిమానులు కూడా కామెంట్లు చేస్తున్నారు. ఎందుకంటే పుష్ప సినిమాలో శ్రీవల్లి పాత్రతో అందరినీ ఆకట్టుకుంది రష్మిక. జపాన్లో ఈ సినిమా విడుదల చేసినప్పుడు శ్రీవల్లి పాత్రకు అక్కడి జపాన్ ఆడియన్స్ ఫిదా అయిపోయారు. ఆమెకు విపరీతమైన ఫాలోయింగ్ కూడా వచ్చేసింది. ఈ నేపథ్యంలోనే అక్కడి సోషల్ మీడియా ఫాలోయింగ్ చూసి నిర్వాహకులు ఈమెను వరుసగా మళ్లీ ఆహ్వానించినట్లు తెలుస్తోంది . ఏది ఏమైనా భారతీయ నటీమణులు ఇలా గ్లోబల్ స్టార్లుగా ఎదుగుతున్నారు అనడానికి రష్మిక మరో ఉదాహరణగా నిలిచింది అని చెప్పవచ్చు. ఇప్పటికే ఆస్కార్ వేదికపై ప్రియాంక చోప్రా రెండవసారి కనిపించి సంచలనం సృష్టించింది.

# రియా బోల్డ్ డెనిమ్ లుక్ వైరల్





ఊహించనిది జరిగితే దానిని ఎదుర్కోవడమే ధైర్యవంతుని లక్షణం. అలాంటి ధైర్యం తనకు ఉందని నిరూపించింది రియా చక్రవర్తి. తూనీగ తూనీగ సినిమాతో టాలీవుడ్ లో అడుగుపెట్టిన రియా చక్రవర్తి బాలీవుడ్ యువహీరో సుశాంత్ సింగ్ తో ప్రేమాయణం సాగించడం, డ్రగ్స్ స్కామ్, మనీలాండరింగ్‌లో తన పేరు వినిపించడం, అనంతరం సుశాంత్ ఆత్మహత్య వగైరా సంచలనాలు అయ్యాయి. ఈ కేసులో రియా చక్రవర్తి అరెస్టయి జైలులో కొన్ని నెలలపాటు ఉండాల్సి వచ్చింది. ప్రస్తుతం బెయిల్ పై బయటే ఉన్న రియా తిరిగి తన జీవితాన్ని కొత్త కోణంలో చూపించేందుకు చేయని ప్రయత్నం లేదు. రియా చక్రవర్తి తన మాజీ ప్రియుడు, నటుడు సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ జూన్ 2020లో మరణించిన తర్వాత తనపై వచ్చిన అభియోగాలు క్లియర్ కావడానికి ముందు కొంతకాలం జ్యుడీషియల్ రిమాండ్‌లో కూడా ఉంది. దీనిపై అప్పట్లో హ్యూమన్స్ ఆఫ్ బాంబేతో మాట్లాడిన రియా, వీటన్నింటికీ ముందు తాను భ్రమలతో కూడుకున్న ఆశావాదిని అని తెలిపింది.

తాను ఎప్పుడూ తన పనిని ఆస్వాధించాలనుకుంటానని, ఎలాంటి లక్ష్యాలు లేకుండా ఆర్థికంగా స్వతంత్రంగా ఉండాలని కోరుకుంటానని రియా చక్రవర్తి అన్నారు. ఆరోపణల కారణంగా..దేశం మొత్తం నాపై ఎలాంటి అభిప్రాయాన్ని కలిగి ఉంటుందో, మంచి లేదా చెడును మరచిపోతుందని నేను కచ్చితంగా ఊహించలేను! నటిగా కూడా నా ఆశయం ఎప్పుడూ నంబర్ 1 కాదు.. నేను ఒక క్రాఫ్ట్‌గా నటనను ఆస్వాధించడం ప్రారంభించాను. దాని గురించి లక్ష్యాలు లేవు. జగరబోయేదానికి ఎవరూ నన్ను సిద్ధం చేయలేదు. వారు నన్ను.. చుడైల్, కాలా జాదు కర్నే వాలీ, నాగిన్ లాంటి పేర్లతో పిలుస్తారు.. కానీ నేను దేనినీ నిజంగా పట్టించుకోను. ఇలాంటివి ఇంతకుముందు నన్ను కలవరపెట్టేవి కానీ ఇప్పుడు కాదు! అని తెలిపింది. అయితే రియా తన జీవితాన్ని తిరిగి పొందాలంటే %-%క్షమించే మార్గం%-%లో వెళ్ళవలసిందిగా భావించానని, దాదాపు బలవంతంగా ఇది జరిగిందని చెప్పింది. జరిగి నదంతా క్షమించాలని నా హృద యంలో ఉంటుందని నేను అనుకోలేదు. కానీ నేను చాలా కాలంగా చాలా కోపంగా ఉన్నందున క్షమాగుణం సింపుల్ మార్గంగా మారింది. నాకు వచ్చిన కోపం అంతా గట్ సమస్యలు.. అసిడిటీ మాత్రమే. నేను దాదాపు మూడేళ్లపాటు ఎసిడిటీతో చాలా బాధపడ్డాను. క్షమాపణ ఒక్కటే ఆప్షన్‌గా మారింది. నేను దాదాపు క్షమాపణ మార్గంలోకి వెళ్ళవలసి వచ్చింది.. అని తెలిపింది. 2020లో సుశాంత్ మరణించిన తర్వాత, రియా అతడి ఆత్మహత్యకు ప్రేరేపించిందని ఆరోపణలు వచ్చాయి. మనీలాండరింగ్ ఆరోపణలపై రియాను ఆమె సోదరుడు షోక్‌ను కూడా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) ప్రశ్నించింది. సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ) కేసును స్వాధీనం చేసుకున్న తరువాత, నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్‌సిబి) సుశాంత్‌కు గంజాయి సరఫరా చేశారనే ఆరోపణతో రియాను ఆమె సోదరుడిని అరెస్టు చేసింది. అయితే సుశాంత్ డ్రగ్స్ వ్యసనానికి రియా ఆర్థిక సహాయం చేసిందనే ఎన్‌సిబి సిద్ధాంతాన్ని బాంబే హైకోర్టు తిరస్కరించింది. రియా వరుస ఫోటోషూట్లు: రియా చక్రవర్తి ఇటీవల గతాన్ని మరిచి యాక్టివ్ గా ఉంటోంది. సోషల్ మీడియాల్లో నిరంతరం తన లేటెస్ట్ ఫోటోషూట్లను షేర్ చేస్తూ అభిమానుల్లో ఉత్సాహం నింపుతోంది. ఒక వివాదం తర్వాత తనకు అవకాశాలిచ్చేవారు కరువయ్యారు. కానీ మొక్కవోని ధీక్షతో తన వంతు ప్రయత్నాలను ఆపడం లేదు. ఇటీవల సోషల్ మీడియాల్లో రియా గ్లామ్ ఫోటోగ్రాఫ్స్ వేగంగా వైరల్ అవుతున్నాయి. తాజా ఫోటోషూట్ లో రియా డెనిమ్స్ లో స్టన్నింగ్ లుక్ తో కనిపించింది. ఓవైపు డెనిమ్స్ ధరించినా ఇన్నర్ అందాలను ఎలివేట్ చేయడంలో రియా ఎక్కడా తగ్గలేదు. మెడలో గోల్డ్ పెండెంట్ చైన్ రియా అందాలను స్పైసప్ చేసింది. ప్రస్తుతం ఈ ఫోటోగ్రాఫ్స్ అంతర్జాలంలోకి దూసుకెళుతున్నాయి.

# నభా నటేష్ అందాల తుఫాన్.. ఈసారి హాట్‌నెస్ పీక్‌లో!

తెలుగు తెరపై తనదైన ముద్ర వేసిన అందాల భామ నభా నటేష్, తాజాగా సోషల్ మీడియాలో సెగలు పుట్టిస్తోంది. బ్లాక్ కలర్ శారీలో తన హాట్ అందాలను ఆరబోస్తూ ఆమె ఇచ్చిన స్టిల్స్ ఇప్పుడు ఇంటర్నెట్‌ను షేక్ చేస్తున్నాయి. కొన్ని రోజుల తర్వాత రీ-ఎంట్రీ ఇచ్చిన ఈ 'ఇస్మార్ట్' పిల్ల, వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉండటమే కాకుండా.. గ్లామర్ డోస్ పెంచి అభిమానుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తోంది. అసలు ఆ ఫోటోల విశేషాలేంటో చూద్దాం.



## బ్లాక్ శారీలో నభా మెరుపులు.. వైరల్ అవుతున్న ఫోటోలు:

నభా నటేష్ అంటేనే ఒక ఎనర్జీ. సినిమాల్లోనే కాదు, సోషల్ మీడియాలో కూడా ఆమె చాలా యాక్టివ్‌గా ఉంటుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ బ్లాక్ కలర్ శారీలో అదిరిపోయే ఫోటోషూట్ చేసింది. తన నడుము ఒంపులు, ఎద అందాలు హైలెట్ అయ్యేలా ఆమె ఇచ్చిన బోల్డ్ స్టిల్స్ చూసి నెటిజన్లు ఫిదా అయిపోతున్నారు. "బ్లాక్ బ్యూటీ అంటే నీవే నభా" అంటూ కామెంట్స్ సెక్షన్‌ను నింపేస్తున్నారు. ప్రస్తుతం ఈ ఫోటోలు ఇన్‌స్టాగ్రామ్‌లో విపరీతంగా ట్రెండ్ అవుతున్నాయి.

## నన్ను దోచుకుందువటే నుండి ఇస్మార్ట్ శంకర్ వరకు:

కన్నడ సోయగం అయిన నభా, 2018లో 'నన్ను దోచుకుందువటే' సినిమాతో టాలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. ఆ సినిమా ఆశించిన ఫలితాన్ని ఇవ్వకపోయినా, పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన 'ఇస్మార్ట్ శంకర్' ఆమె దశను మార్చేసింది. ఆ సినిమాలో తెలంగాణ యాసలో మాట్లాడుతూ, మాస్ లుక్‌లో నభా చేసిన హంగామా అంతా ఇంతా కాదు. ఇక ఆ ఒక్క సినిమాతో ఓవర్‌నైట్ స్టార్ అయిపోయిన ఈ బ్యూటీ, వరుసగా క్రేజీ ఆఫర్లను దక్కించుకుని తెలుగు ప్రేక్షకుల ఫేవరెట్ హీరోయిన్‌గా మారిపోయింది.

## ప్రమాదం నుంచి కోలుకుని.. అదిరిపోయే రీ-ఎంట్రీ:

కెరీర్ ఫుల్ స్వింగ్‌లో ఉన్న సమయంలోనే నభాకు ఒక చిన్న యాక్సిడెంట్ జరిగింది. దీనివల్ల ఆమె కొంతకాలం పాటు సినిమాలకు బ్రేక్ ఇచ్చి బెడ్ రెస్ట్ తీసుకోవాల్సి వచ్చింది. ఆ గ్యాప్ తర్వాత మళ్ళీ ఫుల్ ఎనర్జీతో రీ-ఎంట్రీ ఇచ్చింది. ఇక ఇటీవల ప్రియదర్శి సరసన 'డార్లింగ్' చిత్రంతో పలకరించినప్పటికీ, ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద నిలబడలేకపోయింది. అయినప్పటికీ నభా క్రేజ్ ఏమాత్రం తగ్గలేదు. ప్రస్తుతం ఆమె చేతిలో మూడు భారీ ప్రాజెక్టులు ఉండటం విశేషం.



## స్వయంభు, నాగబంధంతో మళ్ళీ ఫామ్‌లోకి:

ప్రస్తుతం నభా నటేష్ 'స్వయంభు', 'నాగబంధం' మరియు 'ట్రైసన్ నాయుడు' వంటి విభిన్నమైన చిత్రాల్లో నటిస్తోంది. ఈ సినిమాలు ఆమె కెరీర్‌కు చాలా కీలకం కానున్నాయి. ముఖ్యంగా పీరియాడిక్ డ్రామాగా వస్తున్న స్వయంభుపై భారీ అంచనాలు ఉన్నాయి.ఇక ఈ సినిమాల్లో కనీసం రెండు హిట్టయినా నభా రేంజ్ మళ్ళీ టాప్ ప్లేస్‌కు వెళ్లడం ఖాయం. అటు గ్లామర్ పరంగా, ఇటు నటన పరంగా తనను తాను నిరూపించుకోవడానికి నభా గట్టిగానే ప్రయత్నిస్తోంది.

## ముగింపు: ఇస్మార్ట్ పిల్లా ఈజ్ బ్యాక్:



యాక్సిడెంట్ వంటి కష్టాలను దాటుకుని మళ్ళీ వెండితెరపై మెరవడానికి నభా చేస్తున్న కృషిని అభినందించాల్సిందే. తన గ్లామర్‌తో కుర్రాళ్ల మనసు గెలుచుకుంటూనే, మరోవైపు వైవిధ్యమైన పాత్రలతో మెప్పించడానికి సిద్ధమవుతోంది. మరి రాబోయే సినిమాలతో ఈ అందాల భామ బాక్సాఫీస్ వద్ద ఎలాంటి మ్యాజిక్ చేస్తుందో వేచి చూడాలి. ఏది ఏమైనా, తన హాట్ ఫోటోలతో నభా మరోసారి సోషల్ మీడియా క్వీన్ అని నిరూపించుకుంది.

# రాయ్ లక్ష్మి బీచ్ గ్లామర్.. నెటిజన్లకు విజువల్ ట్రీట్!



సౌత్ ఇండియన్ సినిమా గ్లామర్ క్వీన్, 'రత్తాలు' ఫేమ్ రాయ్ లక్ష్మి మరోసారి సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. తన హాట్ లుక్స్‌తో ఎప్పటికప్పుడు కుర్రకారు గుండెల్లో రైళ్లు పరిగెత్తించే ఈ భామ, తాజాగా స్విమ్మింగ్ పూల్‌లో చిల్ అవుతున్న ఫోటోలను షేర్ చేసింది. వెకేషన్ మూడ్‌లో ఉన్న లక్ష్మి, తన పర్ఫెక్ట్ ఫిగర్‌తో ఇంటర్నెట్‌ను హీటెక్కిస్తోంది. కేవలం గంటల్లోనే ఈ ఫోటోలు నెట్టింట వైరల్‌గా మారి ఫ్యాన్స్‌ను కట్టిపడేస్తున్నాయి. ఆ విశేషాలు చూద్దాం..





## వెకేషన్ ఎంజాయ్ చేస్తూ.. ఓనింగ్ ది మోమెంట్:

రాయ్ లక్ష్మి ప్రస్తుతం తన బిజీ షెడ్యూల్ నుంచి చిన్న బ్రేక్ తీసుకుని వెకేషన్ ఎంజాయ్ చేస్తోంది. ఇందులో భాగంగా స్విమ్మింగ్ పూల్‌లో దిగిన కొన్ని స్టన్నింగ్ ఫోటోలను తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పోస్ట్ చేసింది. ఈ ఫోటోలకు, నేను మాత్రమే.. ఈ క్షణాన్ని ఆస్వాదిస్తూ అనే ఆసక్తికరమైన క్యాప్షన్‌ను జోడించింది. ఆమె చూపులు, ఆ గ్లామర్ చూస్తుంటే కుర్రాళ్లకు నిద్రపట్టడం కష్టమే అనిపిస్తోంది. ఎప్పటిలాగే తన స్టైలిష్ లుక్స్‌తో తనేంటో మరోసారి నిరూపించుకుంది.



## రత్తాలు క్రేజ్.. ఐటెం సాంగ్స్ స్పెషలిస్ట్:

తెలుగు ప్రేక్షకులకు రాయ్ లక్ష్మి అనగానే ముందుగా గుర్తొచ్చేది 'ఖైదీ నెంబర్ 150'లోని 'రత్తాలు రత్తాలు' సాంగ్. మెగాస్టార్ చిరంజీవితో కలిసి ఆమె వేసిన స్టెప్పులు థియేటర్లను ఊపేశాయి. అలాగే పవన్ కళ్యాణ్ 'సర్దార్ గబ్బర్ సింగ్'లో కూడా స్పెషల్ సాంగ్‌తో అలరించింది. కేవలం ఐటెం సాంగ్స్ మాత్రమే కాకుండా, 'కాంచనమాల కేబుల్ టీవీ' వంటి సినిమాల్లో హీరోయిన్‌గా నటించి తన నటనతోనూ మెప్పించింది. సౌత్ ఇండస్ట్రీలో గ్లామర్ అండ్ డ్యాన్స్ అంటే రాయ్ లక్ష్మి పేరే వినిపిస్తుంది.

## ఫిట్‌నెస్ రహస్యం.. 30 ప్లస్‌లోనూ అదే అందం:



రాయ్ లక్ష్మికి ప్రస్తుతం 36 ఇయర్స్, కానీ ఆమెను చూస్తుంటే ఇరవై ఏళ్ల అమ్మాయిలాగే కనిపిస్తుంది. ఆమె ఫిట్‌నెస్ పట్ల తీసుకునే జాగ్రత్తలే అందుకు కారణం. నిత్యం యోగా, జిమ్ వర్కవుట్స్ చేస్తూ తన బాడీని చాలా పర్ఫెక్ట్‌గా మెయింటైన్ చేస్తోంది. అందుకే ఆమె ఏ డ్రెస్ వేసినా, ముఖ్యంగా బికినీ ఫోటో షూట్‌లు చేసినా అవి ఇన్‌స్టంట్‌గా వైరల్ అవుతుంటాయి. టాలీవుడ్, కోలీవుడ్, మాలీవుడ్ ఇలా అన్ని భాషల్లోనూ ఆమెకు భారీ ఫాలోయింగ్ ఉండటానికి ఇదే ప్రధాన కారణం.

## సోషల్ మీడియా క్వీన్:

మొత్తానికి రాయ్ లక్ష్మి తన లేటెస్ట్ ఫోటోలతో మరోసారి హాట్ టాపిక్ అయిపోయింది. సినిమా అవకాశాల సంగతి పక్కన పెడితే, సోషల్ మీడియాలో మాత్రం ఆమె రేంజ్ తగ్గడం లేదు. తన వెకేషన్ ఫోటోలను చూసి నెటిజన్లు రకరకాల కామెంట్స్ చేస్తున్నారు. "నిజమైన బికినీ క్వీన్ అంటే నువ్వే" అంటూ అభిమానులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. మరి ఈ రేంజ్ గ్లామర్ షో చేస్తున్న మన 'రత్తాలు'కు త్వరలోనే మరిన్ని క్రేజీ ఆఫర్లు రావాలని మనమూ కోరుకుందాం.

# దేశీ నైట్స్.. లుక్స్ తో చంపేస్తున్న బాలయ్య బ్యూటీ!



సమయం దొరికితే చాలు వెకేషన్స్ అంటూ ఎంజాయ్ చేస్తున్న హీరోయిన్స్ అటు డే టైం లోనే కాకుండా ఇటు నైట్ టైమ్స్ లో కూడా నగర అందాలను చూస్తూ.. ఆస్వాదిస్తూ గ్లామర్ తో అభిమానులను కూడా అలరిస్తున్నారు. ఈ క్రమంలోనే బాల్కనీలో పౌర్ణమి వెన్నెలలో చల్లని గాలులకు మరింత హీట్ పుట్టించేలా అందంగా ముస్తాబయి అందరి మనసులు దోచుకుంటోంది ప్రముఖ బ్యూటీ ప్రగ్యా జైస్వాల్. మెరూన్ రెడ్ కలర్ చీర కట్టి అందాలు ఆరబోస్తూ.. బాల్కనీలో నగర అందాలను ఆస్వాదిస్తూ షేర్ చేసిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. పైగా ఈ ఫోటోలకు దేశీ లుక్స్ అంటూ జోడించిన క్యాప్షన్ విపరీతంగా ఆకట్టుకుంటుంది. ఇక ఈ మధ్యకాలంలో ఎక్కువగా గ్లామర్ వలకబోస్తూ ప్రేక్షకులను అలరిస్తున్న ప్రగ్యా జైస్వాల్ మరొకసారి మేడ మీద నుంచి అందాలు ఆరబోయడంతో అభిమానులు ఈమె అందానికి ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.. ప్రగ్యా జైస్వాల్ అందం చూసి అభిమానులు ఒక్కొక్కరు ఒక్కో విధంగా కామెంట్ చేస్తూ ఆమెపై తమ ప్రేమను పంచుకుంటున్నారు. మొత్తానికైతే ప్రగ్యా జైస్వాల్ షేర్ చేసిన ఈ ఫోటోషూట్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ప్రగ్యా జైస్వాల్ మధ్యప్రదేశ్ లోని జబల్పూర్ లో జన్మించింది. పూణేలోని సింబయాసిస్ లా స్కూల్ లో చదివింది. అలాగే సింబయాసిస్ విశ్వవిద్యాలయంలో చదువుతున్న రోజుల్లోనే వివిధ రకాల అందాల పోటీలలో పాల్గొని విజయవంతమైన మోడల్గా ఎదిగింది. కళా, సంస్కృతి రంగంలో ఈమె సాధించిన విజయానికి గానూ 2014 జనవరి 22న సింబయాసిస్ సాంస్కృతిక్ పురస్కారం కూడా లభించింది. 2008లో సెమినా మిస్ ఇండియా అందాల పోటీల్లో పాల్గొని మిస్ ఫ్రెష్ ఫేస్, మిస్ ఫ్రెండ్ ఆఫ్ ఎర్త్ టైటిల్స్ ను సొంతం చేసుకుంది . అంతేకాదు డాబర్ వాటిక , మిలీనియం హైపర్ మార్కెట్ ఫర్ దుబాయ్, రిలయన్స్ డిజిటల్ ఎఫ్బిబి వంటి ఎన్నో పాపులర్ బ్రాండ్స్ కి అంబాసిడర్ గా కూడా చేసింది. అలా పాపులారిటీ సొంతం చేసుకున్న ప్రగ్యా జైస్వాల్ తొలిసారి 2014లో తెలుగు, తమిళ్ ద్విభాష చిత్రమైన డేగాలో అవకాశం అందుకుంది. ఆ తర్వాత టిట్టు ఎంబీఏ అనే హిందీ సినిమాతో బాలీవుడ్లోకి అడుగుపెట్టిన ఈమె 2015లో తెలుగులో వచ్చిన మిర్చి లాంటి కుర్రాడు సినిమాతో తెలుగు సినీ పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ సినిమాతో ప్రేక్షకులను పెద్దగా ఆకట్టుకోకపోయినా ఆ తర్వాత క్రిష్ దర్శకత్వంలో వచ్చిన కంచె సినిమాలో నటించింది. ఈ సినిమాతో మంచి పేరు కూడా సొంతం చేసుకుంది. నిజానికి క్రిష్ గతంలో తీసిన గబ్బర్ ఈజ్ బ్యాక్ అనే సినిమాలో పాత్ర కోసం ఆడిషన్ ఇచ్చింది. కానీ ఆ పాత్ర ఆమెకు లభించలేదు. అందుకే క్రిష్ తన తదుపరి చిత్రంలో ఈమెకు అవకాశం కల్పించారు. ఇక అఖండ, డాకు మహారాజ్ సినిమాలతో భారీ పాపులారిటీ అందుకున్న ఈమె.. ఇప్పుడు మళ్లీ స్టార్ హోదాను దక్కించుకోవడానికి ప్రయత్నాలు చేస్తోంది.

## కేసీఆర్ మాదిరిగానే రేవంత్ నాటకాలు: కిషన్ రెడ్డి



ఢిల్లీ : సీఎం రేవంత్ రెడ్డి బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతున్నారంటూ కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవుళ్ల పై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను అందరూ ఛీదరించుకుంటున్నారని అ?న్నారు. '2023లో మీరు ఇచ్చిన 6 గ్యారెంటీలు, 420 సబ్ గ్యారెంటీలు అమలు చేయకుండా నాటకాలు ఆడుతున్నారు. దేవుళ్ళపై అవాకులుచెవాకులు మాట్లాడుతున్నారు' అని కిషన్ రెడ్డి అన్నారు. తన అవసరాల కోసం ఏ గడ్డి తినడానికి అయినా ఆయన వెనుకాడరని, గతంలో కెసిఆర్ ఆడిన నాటకాలే రేవంత్ ఆడుతున్నారన్నారు. తన వైఫల్యాలు కప్పి పుచ్చుకునేందుకు రేవంత్ రాజ్యాంగ సంస్థలపై దాడి చేస్తున్నారని, హిందువులంటే చులకనగా మాట్లాడుతున్నారని అన్నారు. ఇతర మతాలపై ఇలా మాట్లాడే దమ్ముందా? అని ప్రశ్నించారు. 50 శాతం పెంపు ఫార్ములాతో దక్షిణ రాష్ట్రాలకు నాయ్యం చేస్తామంటే ఎందుకు కాంగ్రెస్ ముందుకు రావడం లేదు. సోనియా కుటుంబానికి బానిస అని, ఆ కుటుంబం కోసం ప్రాణ త్యాగం చేస్తానని రేవంత్ అంటున్నారన్నారు. ?కాగా ఎల్లుండి అమిత్ షా హైదరాబాద్ వస్తున్నారని, నాలుగున తూప్రాన్ లో పాల ఉత్పత్తి సహకార సమాఖ్య భవన్ శంకుస్థాపన చేస్తారని కిషన్ రెడ్డి తెలిపారు. అక్టోబర్ 2 నుంచి స్వచ్ఛ భారత్ అభియాన్ చేపట్టనున్నామని, ఫైళ్ల క్లియరెన్స్ పై ప్రత్యేక దృష్టి పెడుతున్నామని తెలిపారు.

## రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి వైఎస్సార్‌సీపీ లేఖ



తాడేపల్లి: స్థానిక సంస్థల ఎన్నికల అంశానికి సంబంధించి రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి వైఎస్సార్‌సీపీ లేఖ రాసింది. స్థానిక ఎన్నికల బరిలో ఉండే అభ్యర్థులకు సర్టిఫికేట్ల జారీ ఆలస్యంపై ఫిర్యాదు చేస్తూ లేఖ రాసింది. ఈ మేరకు వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి.. రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి లేఖ రాశారు. కుల, కమ్యూనిటీ సర్టిఫికెట్లు, నో-డ్యూస్, ఎన్ఓసీ సర్టిఫికెట్ల జారీలో జాప్యంపై ఫిర్యాదు చేశారు. సర్టిఫికేట్లు అందకపోతే నామినేషన్ ప్రక్రియలో ఇబ్బందులు ఎదురవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. సర్టిఫికేట్ల జారీని ఆలస్యం లేకుండా చూడాలని ఎస్ఈసీకి విన్నవించారు. ఈ మేరకు అధికారులకు తక్షణ ఆదేశాలు ఇవ్వాలని ఎస్ఈసీని కోరారు. ఇందులో ఎలాంటి వివక్షతకు తావులేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.

## కెప్టెన్ స్మిట్ మచ్చార్‌కు సెల్యూట్: వైఎస్ జగన్



తాడేపల్లి: ఫ్లైదుబాయ్ విమాన కెప్టెన్ స్మిట్ మచ్చార్‌పై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ ప్రశంసలు కురిపించారు. ప్రయాణికులు, సిబ్బంది ప్రాణాలను కాపాడేందుకు ఆయన అసాధారణ ధైర్యసాహసాలు ప్రదర్శించారని కొనియాడారు. ఫ్లైదుబాయ్ విమాన ఘటన విషయమై వైఎస్ జగన్ ఎక్స్ వేదికగా స్పందించారు. ఈ సందర్భంగా.. 'ప్రయాణికుల భద్రతే లక్ష్యంగా కెప్టెన్ స్మిట్ మచ్చార్ ధైర్యంగా నిలిచారని వైఎస్ జగన్ పేర్కొన్నారు. ఆయన ధైర్యం, త్యాగం, నిస్వార్థ సేవ ప్రశంసనీయమని అన్నారు. ప్రయాణికులు, సిబ్బంది ప్రాణాలను కాపాడేందుకు ఆయన అసాధారణ ధైర్యసాహసాలు ప్రదర్శించారు. స్మిట్ మచ్చార్ దేశం గర్వించదగ్గ నిజమైన హీరో అని కొనియాడారు. అలాగే, కెప్టెన్ స్మిట్ మచ్చార్ త్వరగా కోలుకోవాలని వైఎస్ జగన్ ఆకాంక్షించారు.ు

## హైదరాబాద్ షాపుల్లో 'మేడ్ ఇన్ పాకిస్థాన్'




హైదరాబాద్: పాకిస్థాన్ నుంచి అక్రమంగా దిగుమతి అయిన కాస్మెటిక్ ఉత్పత్తులను విక్రయిస్తున్న షాపులపై టాస్క్‌ఫోర్స్, సీడీఎస్‌సీఓ అధికారులు మెరుపు దాడులు చేశారు. నాంపల్లి, హబీబ్‌నగర్‌లోని పలు షాపులు, గోడౌన్‌లలో నిర్వహించిన తనిఖీల్లో రూ.7 లక్షల విలువైన అనధికారిక కాస్మెటిక్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. అనుమతులు, రిజిస్ట్రేషన్ లేకుండా విక్రయిస్తున్న ఈ ఉత్పత్తుల్లో హానికరమైన భారలోహాలు ఉండే అవకాశం ఉందన్న హెచ్చరికలతో అధికారులు అప్రమత్తమయ్యారు. ఈ అక్రమ సరఫరా వెనుక ఉన్న ముంబై డీలర్ నుంచి హైదరాబాద్ వరకు సాగుతున్న నెట్‌వర్క్‌పై దర్యాప్తు చేపట్టారు. నాంపల్లి, హబీబ్ నగర్‌లోని బ్యూటీ లేడీస్ ఎంపోరియం, బ్యూటీ క్వీన్ షాప్, ఎస్.జె. మెడికల్ షాపుల్లో అధికారులు తనిఖీలు చేపట్టారు. నిషేధిత, అనధికారిక కాస్మెటిక్ ఉత్పత్తుల జాబితాలో ఇవి ఉన్నాయని.. భారత్‌లో దిగుమతి చేసుకోవడానికి సంబంధిత అధికారుల నుంచి ఎలాంటి అవసరమైన రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ పొందలేదని అధికారులు స్పష్టం చేశారు. గుర్తించిన ఉత్పత్తులలో చర్మ కాంతి కోసం విక్రయిస్తున్న బ్యూటీ క్రీములు, సబ్బులు ఉన్నాయని.. ఇవి పాకిస్తాన్‌లో తయారయ్యాయని.. ఎలాంటి ముందస్తు అనుమతులు, రిజిస్ట్రేషన్ లేకుండా భారత్‌లోకి అక్రమంగా దిగుమతి చేసుకున్నట్లు తేలింది. ప్రాథమిక విచారణలో ఈ కాస్మెటిక్ ఉత్పత్తులను ముంబైకి చెందిన ఓ డీలర్ నుంచి కొనుగోలు చేసినట్లు తెలిసింది. అతను విదేశాల నుండి ఈ ఉత్పత్తులను తెప్పించి హైదరాబాద్‌లోని డీలర్లకు సరఫరా చేస్తున్నట్లు అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక విక్రేతలు ఈ పాకిస్తాన్ ఆధారిత ఉత్పత్తుల కొనుగోలుకు సంబంధించి ఎలాంటి సరైన బిల్లులు, ఇన్వాయిస్‌లు, రసీదులు నిర్వహించడం లేదని ప్రాథమిక విచారణలో వెల్లడైంది. ఇదే తరహాలో హైదరాబాద్, సంతోష్ నగర్‌లోని మదీనా కాస్మెటిక్ యజమాని సయ్యద్ ఇస్మాయిల్ కూడా తన షాపులో ఇటువంటి అనధికార కాస్మెటిక్ ఉత్పత్తులను విక్రయాలు జరుపుతున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ సరుకు ఎక్కడి నుండి వస్తుందనే విషయంపై పోలీసులు ఆరా తీస్తున్నారు. షాపులలో లభించిన సరుకుతో పాటు, అదనపు స్టాక్‌ను ఒక గోడౌన్‌లో భద్రపరిచినట్లు అదికారులు గుర్తించారు. ఎస్.జె. మెడికల్ యజమాని, ఫార్మాసిస్ట్‌గా పనిచేస్తున్న సయ్యద్ ఆబిద్ అలీ కూడా ఈ కాస్మెటిక్ ఉత్పత్తుల విక్రయాలు జరుపుతున్నట్లు విచారణలో తేలింది. అదే ప్రాంతంలో వ్యాపారం చేస్తున్న రియాజుద్దీన్ అనే మరో వ్యక్తి కూడా ఈ విక్రయాల్లో భాగస్వామిగా ఉన్నట్లు అధికారులు గుర్తించారు.

## ఆస్తులపై సీఎం రేవంత్‌కు కేటీఆర్ సవాల్

హైదరాబాద్: సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. తెలంగాణ భవన్‌లో ఆర్మూర్ నియోజకవర్గ నేతలతో కేటీఆర్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కేసీఆర్ కుటుంబం, రేవంత్ రెడ్డి ఆస్తులపై సుప్రీంకోర్టు,హైకోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించే దమ్ముందా అని ప్రశ్నించారు. నా ఆస్తులు, మీ ఆస్తులు పుట్టిన కాడి నుంచి తీద్దాం. కేసీఆర్ పుట్టినప్పటి నుంచి ఇప్పటివరకు, అలాగే మీరు (రేవంత్ రెడ్డి) పుట్టినప్పటి నుంచి నేటి వరకు కూడబెట్టిన ఆస్తులపై సిట్టింగ్ జడ్జితో విచారణకు లేఖ రాయడానికి మీకు దమ్ముందా? అని నిలదీశారు. విచారణలో తమ తప్పుందని తేలితే జడ్జి ఏ శిక్ష వేసినా సిద్ధమని స్పష్టం చేశారు. కమల్ హాసన్,రజనీకాంత్ కంటే సీఎం రేవంత్ గొప్పగా నటిస్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకే రేవంత్ నిరాధార ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. తాను 2006లోనే హోటల్ వ్యాపారం ప్రారంభించానని, అది ఇప్పుడు మూడు హోటల్స్ అయ్యాయని, ఆ వివరాలన్నీ ఎన్నికల అఫిడవిట్లోనే స్పష్టంగా పేర్కొన్నట్లు తెలిపారు. వ్యాపారం చేయడం తప్పా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సిరిసిల్లలో 33 మంది చేనేత కార్మికులు ఆత్మహత్య చేసుకుని చనిపోయినా ప్రభుత్వానికి పట్టడం లేదని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రజా పాలన అస్తవ్యస్తంగా మారిందని విమర్శించారు.

# జైశంకర్ నిర్మొహమాటం



సంక్షోభ కాలంలో తటస్థంగా ఉండటం, మర్యాదలు పాటిస్తూ మంచితనం ఒలకబోయటం కుదరదు. అది అవతలిపక్షానికే లబ్ధి చేకూరుస్తుంది. అమెరికా తీరుపై దౌత్య మార్గాల్లో మన దేశం లోగడ అసంతృప్తి తెలిపిందా అన్నది తెలియదుగానీ... తాజాగా విదేశాంగ మంత్రి జైశంకర్ నిర్మొహమాటంగా మాట్లాడారు. న్యూయార్క్‌లో సోమవారం జరిగిన ఆసియా సొసైటీ పాలసీ ఇనిస్టిట్యూట్(ఏఎస్‌పీఐ) సదస్సులో మన వైఖరేమిటో తెలిపారు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ రెండోసారి ఏలుబడిలో కొచ్చాక మనతో తేడాగా ప్రవర్తిస్తున్నారు. భారత్‌వంటి అతి పెద్ద మార్కెట్ కావాలి. తన ఉత్పత్తులు నచ్చిన ధరకు విక్రయించుకోవాలి. లాభాలు గడించాలి. అదే సమయంలో పాకిస్తాన్‌తో అంటకాగుతూ, ఆకాశానికెత్తుతారు. దాన్ని బుజ్జగిస్తారు. రోగికి పత్యం రుచించనట్టు మనం చెప్పేది ఆయనకు నచ్చదు. నిజానికి ఇది ట్రంప్‌కు మాత్రమే పరిమితమైన వింత కాదు. ఆయన ముందున్న పాలకులు... వారే పార్టీ వారైనా ఇలాగే ప్రవర్తించారు. కాకపోతే దౌత్య మర్యాదలు పెద్దగా తెలియని, ఖాతరుచేయని మనిషి గనుక ట్రంప్ బాహాటంగా ప్రవర్తిస్తున్నారు. అందుకు కారణం లేకపోలేదు. ప్రచ్ఛన్న యుద్ధకాలంలో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ నాయకత్వంలోని భారత్... తనతో కాక నాటి సోవియెట్ యూనియన్‌తో సన్నిహితంగా మెలగటం అమెరికాకు కంటగింపైంది. అందుకు విరుగుడుగా పాకిస్తాన్‌ను చేరదీసింది. భారత్, పాక్‌మధ్య జరిగిన నాలుగు ప్రధాన యుద్ధాల్లోనూ, ఘర్షణల్లోనూ దాని పరోక్ష హస్తం ఉంది. నిజమైన మిత్రదేశంతో ఎలా మెలగాలో అమెరికాకు ఏనాడూ తెలియదు. ఉగ్రవాదంలో పాకిస్తాన్ పాత్రపై స్పష్టమైన సమాచారం ఉన్నా కంటితుడుపు చర్యగా దానికి విడుదల చేయాల్సిన నిధుల్ని ఆపినట్టు నటించటం, కొన్నాళ్లకే ఏదో ఒక సాకుతో విడుదల చేయటం దశాబ్దాలుగా రివాజైంది. ఆయుధ సామగ్రి విషయంలోనూ అంతే. ఉగ్రవాద చేష్టలతో ఆర్థికవ్యవస్థ సర్వనాశనమై దివాళా స్థితిలో పడిన పాకిస్తాన్‌ను ఆర్థికంగా ఆదుకోవాల్సిందే. కానీ అందుకు షరతులుండాలి. ఆ నిధుల్ని ఉగ్రవాదానికి ఊతమందించటానికి మళ్లించకూడదు. ఇందువల్ల మనకొస్తున్న ఇబ్బందులేమిటో అమెరికాకు పట్టదు. అలాగే వాణిజ్య ఒప్పందం పేరిట తాను విధించే షరతులు స్థానిక వ్యాపార, పారిశ్రామిక రంగాలకు చేకూర్చగల నష్టం దానికి లెక్కలేదు. ఈ విషయంలో భారత్ అభ్యంతరాలు ఆయన బేఖాతరు చేస్తారు. అంతా తన నిర్దేశానుసారం అమలు కావాల్సిందేనన్నది ట్రంప్ పట్టుదల. వాణిజ్య ఒప్పందం ఖరారైపోయిందంటూ పలుమార్లు ఆయన ఏకపక్షంగా ప్రకటించారు. మొన్న ఫిబ్రవరిలో సైతం ఇక సంతకాలే తరవాయి అన్నారు. కానీ భారత్‌నుంచి స్పందన లేకపోవటంతో అదనపు సుంకాలు విధించారు. ఈ బాపతు సుంకాలకు కోర్టులో చుక్కెదురైంది. కానీ అధిక సుంకాల పాటపాడుతూ బెదిరించడం మానుకోలేదు. మరోపక్క ఉగ్రవాదంవల్ల భారత్ నష్టపోతున్న వైనం తెలిసినా పాక్‌ను కట్టడి చేయరు. మనపట్ల సహానుభూతి చూపటం ధర్మమనుకోరు. భారత్--పాక్‌ల వైరం సంగతలా వుంచి ప్రపంచం ఇంతటి సంక్లిష్ట స్థితికి చేరుకోవటంలో అమెరికా పాత్ర ఎవరికీ తెలియంది కాదు. ఇరాన్‌పై అమెరికా దుందుడుకు చర్యలవల్ల హార్మూజ్ జలసంధిలో రవాణా నిలిచిపోయింది. ఉక్రెయిన్‌ను యూరప్ దేశాలద్వారా రెచ్చగొట్టి రష్యాను యుద్ధంలోకి నెట్టింది కూడా అమెరికాయే. ఈ రెండు పరిణామాల కారణంగా అంతర్జాతీయ వాణిజ్యం దెబ్బతింది. ముడి చమురు, ఎరువులు, ఆహార ధాన్యాల రవాణా నిలిచిపోయి ప్రపంచ దేశాలన్నీ సంక్షోభంలో పడ్డాయి. చాలా దేశాల ఆర్థికవ్యవస్థలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. దీనికి సూపర్ ఎల్‌నినో రూపంలో వచ్చిపడిన ప్రకృతి వైపరీత్యాలు తోడవుతున్నాయి. అందుకే రానున్న కాలంలో ప్రపంచ ప్రజలు కనీవినీ ఎరుగని పెను సంక్షోభం ఎదుర్కొనబోతున్నారని జైశంకర్ హెచ్చరించారు. ఈ నేపథ్యంలో అమెరికాకు నేరుగా మన అసంతృప్తి తెలియజేయటం, చేస్తున్న తప్పుల్ని దిద్దుకోమని చెప్పటం... ప్రపంచం మునుపట్లా లేదని, ఏకచ్ఛత్రాధిపత్యం రోజులు అంతరించాయని చెప్పడం అత్యవసరం. దీన్ని సకాలంలో నిర్మొహమాటంగా, నిక్కచ్చిగా, తడబాటులేకుండా తెలిపినందుకు ఆయన్ను అభినందించాలి.

# ఓట్ల చోరీ సుడిగుండంలో ఈసీఐ!




ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన ప్రజాస్వామ్యంగా వర్ధిల్లే భారతదేశంలో, ఎన్నికల విశ్వసనీయతే ఈ రోజు ప్రశ్నార్థకమై నిలిచింది. రాజ్యాంగ నిబంధనలకు తిలోదకాలు ఇస్తూ, ఒక వైపు ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ తీసుకుంటున్న ఏకపక్ష నిర్ణయాలు, మరోవైపు మిగతా ఇద్దరు కమిషనర్లు వెలిబుచ్చిన తీవ్ర అభ్యంతరాలు బయటపడటంతో దేశం దిగ్భ్రాంతికి గురైంది. 'ఓట్ల చోరీ' ఆరోపణలు కేవలం ప్రతిపక్షాల రాజకీయ విమర్శలు కావని, స్వయంగా ఎన్నికల రాజ్యాంగ వ్యవస్థలోనే లోతైన సంక్షోభం నెలకొందని స్పష్టమవుతోంది. రాజ్యాంగ వ్యవస్థల ఉనికిని కాపాడుకోవడానికి, ప్రజల ఓటు హక్కు పరిరక్షణ కోసం హైదరాబాద్ నుంచి ఢిల్లీ, చెన్నై నుంచి లక్నో వరకు రోడ్లపైకి వచ్చిన ప్రజాగ్రహం ఇప్పుడు ఒకే గొంతుకతో ప్రశ్నిస్తోంది.

### కమిషన్ ఆమోదం లేకుండానే ఆదేశాల జారీ..

గత 10 నెలల కాలంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియ, ఓటర్ల నమోదు ఫారం-6 మార్పులు, సాఫ్ట్‌వేర్ నియంత్రణ వంటి అత్యంత కీలక అంశాలపై తోటి ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషీ కనీసం 14 సార్లు తమ తీవ్ర నిరసనను, అభ్యంతరాలను లిఖితపూర్వకంగా వ్యక్తం చేశారు. అమలులో ఉన్న నిబంధనలను ఉల్లంఘిస్తూ ఫారం-6లో 'గత ఎస్ఐఆర్ జాబితాలో మీ తాతలు, తండ్రుల పేర్లు ఉన్నాయా?" అనే కాలమ్‌ను కొత్తగా చేర్చడాన్ని 'చట్టవిరుద్ధం, అధికార దుర్వినియోగం' అని సంధు ఆక్షేపించినా సీఈసీ దాన్ని బేఖాతరు చేశారు.. కమిషన్ ఆమోదం లేకుండానే ఈసీఐ పేరుతో ఆదేశాలు జారీ అవుతున్నాయని, రాష్ట్ర కమిషన్ల స్వేచ్ఛను హరిస్తున్నారని ఇద్దరు కమిషనర్లు ఏకంగా కేబినెట్ కార్యదర్శికి ఫిర్యాదు చేయడం భారత ఎన్నికల చరిత్రలోనే మునుపెన్నడూ లేని తీవ్ర సంక్షోభాన్ని కళ్లకు కడుతోంది.

### రాజ్యాంగ వ్యవస్థలో చెలరేగిన అగ్నిపర్వతం..

ఎన్నికల సంఘం అంటే కేవలం ఒక్క వ్యక్తి నిర్ణయం కాదు. అది ప్రజాస్వామ్యానికి రక్షణగా నిలిచే ముగ్గురు సభ్యుల రాజ్యాంగ పీఠం. కానీ, గత పది నెలలుగా ఆ పీఠంపై తీవ్రమైన అసమ్మతి జ్వాలలు రగులుతున్నాయి. కమిషనర్లు పలు మార్లు వ్యక్తపరిచిన అభ్యంతరాలను బేఖాతరు చేస్తూ, సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తీసుకున్న నిర్ణయాలు సంస్థాగత పారదర్శకతను పాతిపెట్టాయి. చట్టబద్ధమైన సవరణలు లేకుండా ఫారం-6లో ఇష్టారీతిన తెచ్చిన మార్పులు అక్రమమని తేల్చడమే కాక, 'కమిషన్ అనుమతి లేకుండా అసలు ఈ ఉత్తర్వులు ఎవరు ఇస్తున్నారు' అని కమిషనర్లే ప్రశ్నించే పరిస్థితి రావడం అగా ధాన్ని సూచిస్తోంది. బెంగాల్‌లో దాఖలైన 16 లక్షల అప్పీళ్ల వెనుక ఏ అధికారిక అనుమతి ఉందో చెప్పాలని అధికారులు నిలదీయడం, కేంద్రీకృత సాఫ్ట్‌వేర్ పేరిట రాష్ట్ర అధికారుల అధికారాలను లాక్కోవడంపై కేబినెట్ సెక్రటరీకి లేఖ రాయడం చూస్తుంటే ఇది కేవలం పరిపాలనాపరమైన లోపం కాదు, భారత రాజ్యాంగ గుండెకాయపై పడిన కోలుకోలేని దెబ్బ అని స్పష్టమవుతోంది.

### సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు..

మరోవైపు, సీఈసీ, ఈసీల నియామక కమిటీ నుంచి భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ)ని మినహాయిస్తూ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కొత్త చట్టాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు ధర్మాసనం సంచలన వ్యాఖ్యలు చేసింది. జస్టిస్ దీపాంకర్ దత్తా స్పందిస్తూ.. 'భారత ప్రజల దురదృష్టం ఏమిటంటే, రాజ్యాంగం నిర్దేశించిన ఉన్నతమైన ఆదర్శాలు నీరుగారిపోయాయి. అధికారంలో ఉన్నవారు స్వతంత్ర ఎన్నికల సంఘాన్ని కోరు కోవడం లేదు. ప్రధానమంత్రి స్వయంగా నియమించిన కేంద్ర మంత్రి, ఆ ప్రధానికి వ్యతిరేకంగా నిలబడతారని ఎలా ఆశించగలం?'"అని స్పష్టం చేశారు.

### వీధుల్లో వెల్లువెత్తిన ప్రజాగ్రహం..

ఇది కేవలం ఢిల్లీలోని వీధుల్లోనో, పార్లమెంట్ ప్రాంగణంలోనో ఆగిపోయిన నిరసన కాదు.. ఇది సామాన్య పౌరుడి అంతరాత్మ నుంచి రగిలిన అగ్నిజ్వాల. హైదరాబాద్ కాపౌండ్స్ నుంచి ఢిల్లీ వీధుల వరకు, చెన్నై తీరం నుంచి లక్నో వీధుల వరకు ప్రతిపక్షాలు, విద్యార్థి సమూహాలు, పౌర హక్కుల పోరాట యోధులు ఏకమై 'మా ఓటు- మా భవిష్యత్తు' నినాదంతో వీధుల్లోకి వచ్చారు. డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లలో 'స్టాప్ ఓట్ చోరీ' హాష్‌ట్యాగ్ మారుమోగుతూ, ప్రొఫైల్ పిక్చర్లు నల్లటి విప్లవ వర్ణంగా మారుతుండటం దేశవ్యాప్తంగా కమ్ముకున్న ప్రజాచైతన్యానికి నిదర్శనం. జ్ఞానేశ్ కుమార్‌ను అభిశంసించేందుకు 'ఇండియా' కూటమి సిద్ధమవుతుండగా, సీజేపీ ప్రతినిధులు 48 గంటల అల్టిమేటమ్ జారీ చేస్తూ "జంతర్ మంతర్ 2.0" దేశవ్యాప్త ఆందోళనకు పిలుపునిచ్చారు.

### దశాబ్దాల ఓటర్లపై 'సాఫ్ట్‌వేర్' పోటు..

ఓటరు జాబితాల సవరణ ప్రక్రియ సాంకేతికత నెపంతో సామాన్యుల పాలిట ఉరితాడై బిగుసుకుంటోంది. పేరులో పొరపాట్లు, ఇంటిపేరు వ్యత్యాసాలు, వయస్సు సరిపోలలేదనే కారణాలతో బీహార్, బెంగా ల్‌లలో కోట్ల మంది పేర్లను సాఫ్ట్‌వేర్ రాత్రికి రాత్రే తొలగించింది. బెంగాల్‌లోనే ఏకంగా 22 లక్షల మంది ఓట్లను తొలగించగా, వారిలో 16.10 లక్షల మంది తమ ఓటు హక్కును పునరుద్ధరించాలని సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఒకే ఇంటి చిరునామాతో 80 మందిని నమోదు చేయడం, బెంగళూరు మహదేవపుర నియోజకవర్గంలోనే లక్షకు పైగా నకిలీ ఓటర్లు వెలుగుచూడటం,ఒక మనిషి - ఒక ఓటు' సూత్రానికి సజీవ ఖననం!

### రాజ్యాంగ ఆత్మను కాపాడుకుందాం!

ఓటు అనేది కేవలం కాగితంపై వేసే ముద్రో, ఈవీఎంలో నొక్కే బటానో కాదు. అది ఈ దేశ పౌరుడి స్వేచ్ఛకు, ఆత్మగౌరవానికి సంకేతం. ఎన్నికల సంఘం తటస్థతను నిరూపించుకోలేకపోతే, నిష్పాక్షికతను కోల్పో తే, అది కేవలం ఓటర్ల జాబితా సమస్యగా మిగలదు ఈ దేశ రాజ్యాంగ ఉనికికే ముప్పుగా పరిణమిస్తుంది. తప్పు దోవ పట్టించే రాజకీయ శక్తులకు, ఏకపక్షంగా వ్యవహరించే అధికారులకు తలవంచకుండా స్వేచ్ఛాయుత, పారదర్శక ఎన్నికల వ్యవస్థను పునరుద్ధరించుకోవాల్సిన సమయం ఇది. నేడు మనం నిశ్శబ్దంగా ఉంటే, రేపు మన పిల్లలకు ప్రశ్నించే హక్కు కూడా ఉండదు. ఓటు హక్కును కాపాడుకోవడం అంటే భారతావని రాజ్యాంగ ఆత్మను కాపాడుకోవడమే.

# తెలంగాణ వారసత్వ సంపదకు గుర్తింపు ఏదీ?




దేశాల సంపదలో పర్యాటక ఆదాయం క్రమక్రమంగా పెరుగుతూ వస్తోంది. పర్యాటకాలు పలు రకాలు. చారిత్రక, సాంస్కృతిక వారసత్వ పర్యాటకం, ఆధ్యాత్మిక పర్యాటకం, పర్యావరణ, సాహస యాత్ర పర్యాటకం వంటివి టూరిస్టులను ఆకర్షిస్తున్నాయి.

### టాప్‌లో తాజ్‌మహల్..

దేశంలో పర్యాటక రంగానికి అధిక ప్రాధాన్యతనిచ్చి, స్వదేశీ టూరిస్టులను ఎక్కువగా ఆకర్షిస్తున్న రాష్ట్రాలలో ఉత్తరప్రదేశ్ మొదటి స్థానంలో ఉంది. తరువాత వరుసగా తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్ లు ఉన్నాయి. అలాగే మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్ రాష్ట్రాలలోని పర్యాటక కేంద్రాలను విదేశీ యాత్రికులు ఎక్కువ సంఖ్యలో సందర్శించడం జరుగుతుంది. మన దేశంలో విదేశీ టూరిస్టులలో అత్యధికంగా సందర్శించే పర్యాటక స్థలాలలో మొదటి స్థానం తాజ్ మహల్‌కు దక్కుతుంది. రెండో స్థానంలో ఆగ్రా ఫోర్ట్, కుతుబ్ మినార్, ఎర్రకోటలు వరుసగా ఉండటాన్ని గమనించవచ్చు.

### వాటిమీదే పర్యాటకుల దృష్టి!

ప్రపంచవ్యాప్తంగా, దేశవ్యాప్తంగానైనా సాంస్కృతిక వారసత్వ కట్టడాలే సందర్శకులను ఎక్కువగా ఆకర్షిస్తున్నాయనేది వాస్తవం. కాబట్టి దేశంలో, రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలంటే ముందుగా ఆయా ప్రాంతాలలో ఉన్న చారిత్రక సాంస్కృతిక వారసత్వ కట్టడాలను గుర్తించి, విస్తృత ప్రచారంలోకి తేవాలి. అక్కడ మౌలిక వసతులను ఏర్పాటు చేయాలి. దేశంలో పురాతన స్మారక చిహ్నాలు, పురావస్తు ప్రదేశాలు, జాతీయ ప్రాముఖ్యత కలిగిన అవశేషాల గుర్తింపు, పరిరక్షణ వంటి నిర్వహణలను ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా(ఎ.ఎస్.ఐ) చూసుకుంటుంది. ఈ కేంద్ర సంస్థ గుర్తింపుతోనే ఆయా వారసత్వ ప్రదేశాలకు దేశవ్యాప్త ప్రచారం, ప్రాధాన్యత లభి స్తుంది. దీనితో దేశీయ, విదేశీయ టూరిస్టులు ఆకర్షించబడుతారు.

### వారసత్వ కట్టడాలలో తెలంగాణ లీస్ట్..!

దేశం మొత్తం కేంద్ర పురావస్తు శాఖ వారసత్వ పరిరక్షణ కట్టడాలు 3,698 ఉంటే, అందులో అత్యధికంగా ఉత్తరప్రదేశ్‌లో 743 ఉన్నాయి. మన పక్క రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్‌లో 135, కర్ణాటకలో 506, తమిళనాడులో 412, మహారాష్ట్రలో 286, చత్తీస్‌ఘడ్‌లో 46ను ఎ.ఎస్.ఐ గుర్తించింది. అయితే తెలంగాణ రాష్ట్రంలో కేంద్ర పురావస్తు శాఖ పరిధిలోని గుర్తింపు కట్టడాలు మూడు నెలల క్రితం వరకు ఎనిమిది. ప్రస్తుతం ఆ సంఖ్య కేవలం పదికి చేరింది. మొత్తం రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను కలిపి చూస్తే అతి తక్కువ వారసత్వ పరిరక్షణ కట్టడాల గుర్తింపు కలిగిన రాష్ట్రం తెలంగాణే. దేశంలో పురావస్తు వారసత్వ కట్టడాల పరిరక్షణ జోన్లు 38. వాటిల్లో అతి తక్కువ సంఖ్యలో పరిరక్షణ ప్రాంతాలు కలిగిన జోన్ హైదరాబాద్‌నే.

### వారసత్వ కట్టడాల అభివృద్ధి..

పర్యాటక రంగ అభివృద్ధికి అవకాశం ఉన్న రాష్ట్రాలలో తెలంగాణ ఒకటి. దీనికి ప్రధాన కారణం అంతర్జాతీయ నగరమైన హైదరాబాద్ ఉండటం. నగరం చుట్టు అనేక సాంస్కృతిక వారసత్వ ప్రాంతాలు, సరదాగా గడిపేందుకు స్థలాలు, మనసుకు ఉల్లాసం కలిగించే వివిధ ప్రదేశాలు కలవు. అందుచేత దేశవిదేశాల నుంచి పర్యాటకులు హైదరాబాద్ సందర్శనకు ఆసక్తి చూపుతున్నారు. ఇవే కాకుండా రాష్ట్రం నలుమూలల అనేక పర్యాటక స్థలాలు కలవు.. తెలంగాణ వారసత్వ సంపదకు పెట్టింది పేరు. కావున రాష్ట్ర ప్రభుత్వం మరింతగా వారసత్వ కట్టడాల అభివృద్ధిపై దృష్టి సారించాలి.

### ఎ.ఎస్.ఐ గుర్తింపుకై ప్రయత్నించాలి!

దేశంలో ఎ.ఎస్.ఐ గుర్తించి, పరిరక్షిస్తున్న ప్రదేశాలనే పర్యాటకులు ఎక్కువ సంఖ్యలో సందర్శిస్తున్నారు.. కాబట్టి తెలంగాణ చారిత్రక సాంస్కృతిక వారసత్వ కట్టడాలకు ఎ.ఎస్.ఐ గుర్తింపు కోసం ప్రయత్నించాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భేషజాలకు పోకుండా తెలంగాణ అస్థిత్వం, వారసత్వాన్ని ప్రపంచానికి చాటింపు జరిగేలా ఈ విషయంలో కలిసికట్టుగా చొరవ చూపాలి. తద్వారా సాంస్కృతిక వారసత్వ ప్రాంతాల సంఖ్య పెరిగి, అభివృద్ధి చెంది వాటిని సందర్శించే పర్యాటకుల సంఖ్య రెట్టింపు అవుతుంది. దీనితో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు, సుస్థిర జీవనోపాధి లభిస్తుంది. చిన్న చిన్న వ్యాపారాలు వృద్ధి చెందుతాయి. మొత్తంగా పర్యాటక రంగం అభివృద్ధి సాధిస్తుంది.

# పేదలకు ఆర్థిక అండ
# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ .....గోపు సత్యనారాయణ





మచిలీపట్నం శ్రీవార్త న్యూస్ పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ వారి కుటుంబాలకు ఆర్థిక అండగా నిలుస్తోందని కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ అన్నారు.మచిలీపట్నం మండలం సారంగిపల్లెం గ్రామంలో బుధవారం నిర్వహించిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్లు అందజేసి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అదే నెలలో భార్యకు పెన్షన్ – ప్రభుత్వం తోడుగా ఉంటుంది:ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,పేదల సంక్షేమమే లక్ష్యంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తామని, ప్రజల కష్టాల్లో అండగా నిలవడం టీడీపీ నాయకుల బాధ్యత అని పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం వచ్చాక పింఛన్ల పంపిణీ వేగంగా జరుగుతోందని, పెన్షన్ పొందుతూ అనారోగ్యం లేదా వృద్ధాప్యంతో చనిపోతే వారికి వస్తున్న పెన్షన్ అదే నెలలో వారి భార్యలకు ఇచ్చి కుటుంబానికి అండగా ఉంటుందని తెలిపారు.ప్రజలకు ఇచ్చిన హామీలకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, దేశంలో ఎక్కడా లేని విధంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకాన్ని ముఖ్యమంత్రి సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని అన్నారు.కార్యక్రమంలో కొక్కిలిగడ్డ ప్రభుదాసు, బొమ్మిడి రామాంజనేయులు, గోకపై విజయ్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# భావి పౌరులుగా విద్యార్థులను
# తీర్చిదిద్దిన ముంజులూరి వెంకట శ్రీరామ చంద్రమూర్తి

క్రమశిక్షణ, నిబద్ధత, నిడారంబత, గంభీరత ఆయనకు ఆభరణాలు !!

(ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు)





ఏలూరు, శ్రీ వార్త ప్రత్యేక ప్రతినిధి పాఠశాలే ఒక దేవాలయం ఉపాధ్యాయుడొక శిల్పి. విద్యార్థులు రాళ్ళు. దేవాలయంలో వున్న రాళ్లను శిల్పి తన శిల్ప కౌశలంతో దేవతా మూర్తులుగా మలచుతాడు. శిల్పంగా మర్చి వారికి మంచి విద్యాబుద్ధులు నేర్పి, విద్యార్థిలో గుప్తంగా వున్న సంపూర్ణతను సాకారం చేయడమే విద్య.విద్యార్థి దశలో మన జీవితంలో అతిముఖ్యమైన వారు ఇద్దరే. తల్లిదండ్రులు, గురువులు. తల్లిదండ్రులు మన భవిష్యత్తు పట్ల ఆరాటంతో అప్పుడప్పుడు కఠినంగా వ్యవహరించవచ్చు. అతి క్రమశిక్షణ రుద్దవచ్చు. కానీ వేలాదిమంది విద్యార్థుల ఎగుడుదిగుడులను చూసిన అనుభవం కలిగిన గురువులు అవేశాలకు లోనుకాకుండా ప్రవర్తించగలరు. చదువులో వెనుకబడిన వారు వెనుకబడినట్లే ఉండరని, ఒక దానిలో కాకపోయినా మరొక దానిలో తమ ప్రతిభా పాటవాలు ప్రదర్శించి జీవితంలో ముందుకు సాగగలరని వారికి తెలుసు. అందుకే పిల్లలపై ఆందోళన చెందే తల్లిదండ్రులకు,విద్యార్థులకు ధైర్యం చెప్పగలరు, ప్రోత్సహించగలరు. భావి పౌరులలో ఆత్మ విశ్వాసాన్ని నింపగలరు. ఈ విధంగా సమాజాన్ని తీర్చదిద్దగల మహాశక్తి ఉపాధ్యాయుల చేతిలో ఉన్నదనడం అంగీకరించాల్సిన విషయం. ముమ్మాటికీ ఈ లక్షణాలు మూర్తీభవించిన వారే ముంజులూరి వెంకట శ్రీరామచంద్రమూర్తి. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరానికి చెందిన ఆయన కృష్ణాజిల్లాలో వివిధ పాఠశాలల్లో పనిచేశారు. మితభాషి, నిడారంబత, గంభీరత ఆయన శైలి అయనకు ఆభరణాలు. ఆయన ఎక్కడ పనిచేసినా మరికొంతకాలం తమ గ్రామంలోనే ఆయన పనిచేయాలని కోరుకునే గ్రామస్తులు, గ్రామ పెద్దల అభిమతం. ఆయన బదిలీ నిలుపుదలచేయాలని అధికారులకు సిఫార్స్ చేసే గ్రామస్తులు, రాజకీయ నాయకుల వైఖరి అది. ఏ పార్టీ అధికారంలో వున్నా ఆయన సేవలు మా గ్రామానికి కావాలని కోరుకునే అన్ని రాజకీయ పార్టీల నాయకులు. ఇలా శ్రీరామ చంద్రమూర్తి గురించి చెప్పుకుంటూపోతే “అందరి వాడు ఆయన” అని జవాబు దొరుకుతుంది. ఇంగ్లీష్, సైన్స్‌నందు ఆయన మంచి నిష్ణాతుడు. బంటుమిల్లి మండలం ముంజులూరు, అర్తమూరు, పెదతుమ్మిడి, పెదగొన్నూరు, కైకలూరు, తాడినాడ తదితర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఆయన పనిచేశారు. చివరగా ఆయన తాడినాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడమాస్టర్ గా పనిచేసి 2023లో పదవీ విరమణ చేశారు. అప్పటి మల్లేశ్వరం నియోజక వర్గం ఎమ్మెల్యే కాగిత వెంకట్రావు, కైకలూరు ఎమ్మెల్యే. యర్నేని రాజా రామచందర్ (రాజబాబు), ముదినేపల్లి ఎమ్మెల్యే పిన్నమనేని వెంకటేశ్వర రావు తడుతరులు ఆయన సేవలను కొనియాడారు. కొంతకాలంగా అనారోగ్యంతో ఏలూరులో ఉంటున్న ముంజులూరి వెంకట శ్రీరామ చంద్రమూర్తి ఇటీవల మరణించారు. ఆయనకు భార్య, ఒక కుమార్తె, కుమారుడు వున్నారు. వీరిద్దరూ వివాహితులు. కుమారుడు శ్రీకాకుళం ఇంజనీరింగ్ కళాశాలలో లెక్చరర్ గా పనిచేస్తున్నారు. కుమార్తె, అల్లుడు కలిదిండి జిల్లా పరిషత్ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. వీరిని ప్రతి ఉపాధ్యాయుడు ఆదర్శంగా తీసుకోవాలని మనం కూడా కోరుకుందాం.

# వృద్ధుల కళ్ళల్లో ఆనందం నింపిన వెలుగు ఫౌండేషన్ -
## ఘనంగా ప్రపంచ వృద్ధుల దినోత్సవ వేడుకలు



కృష్ణాజిల్లా శ్రీ వార్త న్యూస్ వృద్ధులు దేశానికి అమూల్యమైన సంపద అని, 60 ఏళ్లు దాటిన ప్రతి వ్యక్తి ఒక చరిత్ర పుస్తకం వంటివారని మచిలీపట్నం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ టి. లీలా ప్రసాద్ అన్నారు.ఈడేపల్లి ప్రభుత్వ వృద్ధాశ్రమంలో వెలుగు ఫౌండేషన్ అధ్యక్షులు చందమామ బాబు ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ వృద్ధుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముడతల వెనుక జీవిత పాఠాలు:కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ లీలా ప్రసాద్ మాట్లాడుతూ.వృద్ధుల ముడతల వెనుక ఎన్నో జీవిత పాఠాలు, చిరునవ్వు వెనుక అనేక త్యాగాలు దాగి ఉంటాయని, వారిని సన్మానించడం మాత్రమే కాకుండా వారి ఆరోగ్యం, ఆత్మగౌరవం, సంక్షేమాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పిలుపునిచ్చారు. వృద్ధాప్యంలో తేలికపాటి వ్యాయామం, మానసిక ప్రశాంతత అవసరమని సూచించారు.చర్మవ్యాధి నిపుణులు డాక్టర్ టి. ఉష్మ మాట్లాడుతూ తమ పిల్లలు బాగుండాలని త్యాగాలు చేసిన తల్లిదండ్రులు అభినందనీయులని, వారిని గౌరవించడం ప్రతి ఒక్కరి కర్తవ్యమని అన్నారు. వెలుగు ఫౌండేషన్ కృషిని అభినందించారు. ఈ సందర్భంగా ఆమె సుమారు రూ.30 వేల విలువైన మందులను వృద్ధాశ్రమానికి అందజేశారు.



న్యాయవాది లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ, వృద్ధాశ్రమంలో ఉన్నంత మాత్రాన నిరాశ చెందవద్దని, ఉత్సాహంగా జీవించాలని ఆకాంక్షించారు.అనంతరం వృద్ధుల చేత కేక్ కట్ చేయించి, పండ్లు, మిఠాయిలు, సబ్బులు, టూత్ పేస్టులు తదితర నిత్యావసర సామగ్రిని అందజేశారు. వృద్ధుల కోసం ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసి డాక్టర్ లీలా ప్రసాద్, డాక్టర్ ఉష్మ, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ తోట వీరేంద్రనాథ్ వైద్య పరీక్షలు నిర్వహించారు.కార్యక్రమంలో వైద్య, సంక్షేమ శాఖ అధికారులు కళ్యాణి, లక్ష్మీ దుర్గ, వీవీఎస్ రమేష్, వెలుగు ఫౌండేషన్ ఉపాధ్యక్షులు రేపల్లె వెంకట వీర వసంతరావు, డీజే జగ్గారావు, నారాయణపురం పీహెచ్సీ సిబ్బంది పాల్గొన్నారు.

# భక్తుల కోర్కెలు తీర్చే కొంగు బంగారం
# బంటుమిల్లి కనక దుర్గమ్మ తల్లి
# ఆధ్యాత్మిక సేవకులు ఎస్.ఎస్.ఆర్.ఆంజనేయులు



బంటుమిల్లి, శ్రీ వార్త ప్రత్యేక ప్రతినిధి కృష్ణా జిల్లా, బంటుమిల్లి మండలం తాలూకా కార్యాలయం సమీపంలో వేంచేసియున్న శ్రీ కనక దుర్గమ్మ తల్లి భక్తుల కోర్కెలు తీర్చే కొంగు బంగారం గా విరాజిల్లుతోంది. ఆశ్వయుజ శుద్ధ పౌర్ణమి నాడు అనగా 14/10/1989 సంవత్సరంలో బంటుమిల్లి వాస్తవ్యులు గరికిపాటి కూనారావు,ఆయన భార్య సీతామహాలక్ష్మి దంపతులు జైపూర్ నుండి శ్రీ కనక దుర్గమ్మ పాలరాతి విగ్రహం తీసుకొని వచ్చి బంటుమిల్లి తాలూకా కార్యాలయం సమీపంలో ప్రతిష్టించారు. భక్తుల సహకారముతో దేవాలయం నిర్మించారు. ఇప్పటివరకు ఆలయ ధర్మకర్తగా గరికిపాటి కూనారావు కొనసాగారు. తాజాగా గోపిశెట్టి ధనుంజయ రావు ఆలయ అధ్యక్షునిగా నియమితులైన్నారు. ఈ దేవాలయం తొలి ప్రధాన అర్చకునిగా రాచపూడి కాకుళేశ్వర రావు దాదాపు 17 సంవత్సరములు పనిచేశారు. ఆయన భార్య కామేశ్వరమ్మ అమ్మవారి సేవలో తరించారు.వారి మరణానంతరము వారి అల్లుడు శ్రీధరమల్లె సీతారామాంజనేయులు (ఎస్.ఎస్.ఆర్.) వారి కుమార్తె జానకీ లక్ష్మి ఈ ఆలయం అభివృద్ధికి విశేషంగా కృషిచేస్తున్నారు. అమ్మవారి వసతి గృహం, అతిథి గృహం నిర్మాణానికి విరాళం ఇచ్చారు. ఎస్.ఎస్.ఆర్. ఆంజనేయులు తల్లిదండ్రులు కీ.శే. శ్రీధరమల్లె వెంకట సుబ్బారావు, కనక లక్ష్మమ్మ, జానకీ లక్ష్మి తల్లిదండ్రులు కీ.శే. రాచపూడి కాకుళేశ్వర రావు, కామేశ్వరమ్మ



పేరుతో మొదటి అంతస్తుకు విరాళం ఇచ్చారు. అదేవిధంగా మూడవ అంతస్తు నిర్మాణానికి ఎస్.ఎస్.ఆర్.ఆంజనేయులు తాత గారి తాత కీ.శే. శ్రీధరమల్లె వెంకట గోపాల కృష్ణయ్య పేరుతో విరాళం ఇచ్చారు. వసతి గృహంలో ఫర్నిచర్, కుర్చీలు, ఫ్యాన్లు, టాయిలెట్లు వగైరా ఏర్పాటు చేశారు. అమ్మవారికి ఐరన్ బీరువా సమర్పించారు. సరస్వతీ దేవి విగ్రహ ప్రతిష్ఠ కూడా ఎస్.ఎస్.ఆర్. ఆంజనేయులు, శ్రీమతి జానకీ లక్ష్మి దంపతులు చేపట్టారు. అమ్మవారి దేవాలయానికి ఎదురుగా వున్న మంటపానికి “మెష్ “ నిర్మాణం కూడా చేపట్టారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భారీ అన్నదానం, అర్చకులకు, అమ్మవారి సేవకులకు వస్త్ర దానం చేస్తూ ఎస్.ఎస్.ఆర్. దంపతులు శ్రీ కనక దుర్గమ్మ తల్లిపైన తమకున్న భక్తి భావాన్ని చాటుకుంటున్నారు.ఇక్కడ సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఘనంగా నిర్వహిస్తారు. గతంలో ప్రముఖ హాస్య నటుడు దివంగత పద్మనాభం చింతామణి నాటక ప్రదర్శన జరిగింది. ప్రముఖ రంగస్థల నటులు ఆచంట వెంకటరత్నం నాయుడు, ఆచంట బాలాజీ నాయుడు, పలువురు రంగస్థల నటులు దుర్యోధనుని మయ సభ, సత్య హరిశ్చంద్ర, తులసీ జలంధర నాటకాలు ప్రదర్శించారు. అయ్యప్పలు, భవానీలు నిప్పుల గుండం తొక్కడం విశేషం. బంటుమిల్లి, కృత్తివెన్ను, పెడన రూరల్, ముదినేపల్లి మండలాల భక్తులు పెద్ద ఎత్తున శ్రీ కనక దుర్గమ్మ తల్లిని దర్శిస్తారు. అమ్మవారికి ఇతర దేశాలలో కూడా భక్తులు వున్నారు.

### శ్రీధరమల్లె వారి బంధువర్గం భారీగా

ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు పిన తండ్రి శ్రీధరమల్లె వెంకట నారాయణ రావు, పిన తల్లి శ్రీమతి ఆదిలక్ష్మి దంపతులు, (తిరుపతి )ఎస్.ఎస్.ఆర్ ఆంజనేయులు, శ్రీమతి జానకీ లక్ష్మి దంపతులు, ఆయన సోదరి ఆరిమండ్ల అంజనీ దేవి, పిన తండ్రుల కుమారులు డా. శ్రీధరమల్లె శ్రీనాధ్, శ్రీమతి సీతామహాలక్ష్మి, డా. ధనంజయ ( చిత్తూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ )(తిరుపతి ), శ్రీధరమల్లె గిరిధర్, శ్రీమతి వెంకట సుజాత దంపతులు, శ్రీధరమల్లె జవహర్, శ్రీమతి శైలజ దంపతులు, (కా వలి ) శ్రీధరమల్లె వెంకట రత్నాజీ, శ్రీమతి హైమావతి దంపతులు, (తిరుపతి ) మేనత్త అల్లుడు ఉప్పలపాటి హనుమంతరావు, శ్రీమతి విజయలక్ష్మి (ఒంగోలు ), తిరుమల తిరుపతి డిప్యూటీ ఇ. ఓ. రిటైర్డ్ టి. కస్తూరిబాయ్ తదితరులు ప్రతి సంవత్సరం దశరా నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా బంటుమిల్లి కనక దుర్గమ్మ తల్లిని దర్శించుకొని అమ్మవారి మొక్కులు తీర్చుకుంటారు.హైదరాబాదు వాస్తవ్యులు పామర్తి చంద్ర శేఖర్ ఆజాద్, శ్రీమతి సౌజన్య దంపతులు, వేములకొండ వెంకట నాగార్జున, శ్రీమతి సుగుమ దంపతులు, అల్లూరి భాను ప్రకాష్ వర్మ, శ్రీమతి అన్నపూర్ణమ్మ దంపతులు, మదన నవీన్ రెడ్డి, శ్రీమతి లక్ష్మీ ప్రవళిక దంపతులు, భూపతిరాజు వెంకట సత్య సాయిరాజు, శ్రీమతి లక్ష్మి దంపతులు, మంతెన రంగరాజు, శ్రీమతి సుమా కుమారి, గండేపల్లి రాజేందర్, శ్రీమతి గాయత్రి దంపతులు, అడవి సావిత్రమ్మ తదితరులు బంటుమిల్లి శ్రీ కనక దుర్గమ్మ తల్లి ఉభయ దాతలుగా వున్నారు. ఇక్కడ భారీ అన్నదానం, శక్తి వేషాలు, భవానీలు, అయ్యప్పలు దీపాల సేవ, గ్రామోత్సవం, నిప్పుల గుండం, అమ్మవారి ఊరేగింపు తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తారు.

# కావలి కాలుగోళ శాంభవీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు విజయవంతం చేయండి......ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు



కావలి శ్రీ వార్త ప్రత్యేక ప్రతినిధినెల్లూరు జిల్లా కావలి ప్రజల ఆరాధ్యదైవం శ్రీ కలుగోళ శంభవీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు కావలి ఎమ్మెల్యే దగుమాటి కృష్ణా రెడ్డి సౌజన్యంతో ఘనంగా నిర్వహిస్తున్నట్లు దేవాలయం వ్యవస్థాపక ధర్మకర్త కసవరాజు వెంకట కృష్ణమోహన్, ఆలయ కార్యనిర్వాహనాధికారి అరవ రాధాకృష్ణ తెలిపారు. ఈనెల 10 వ తేదీ శనివారం ఉదయం 6 గంటలకు తాళ్లపాలెం కృష్ణయ్య బృందంచే నాద నీరాజన కార్యక్రమంతో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమవుతాయి.ఈనెల 11 నుండి 20 వ తేదీ వరకు జరగనున్న దశరా మహిత్సవాలలో శ్రీ కలుగోళ శంభవీ దేవి రోజుకొక అవతారంలో భక్తులకు దర్శనమిస్తుంది. ఈ రూపలలో అమ్మవారిని దర్శిస్తే సకల శుభాలు కలుగుతాయని పండితులు చేప్పారు. అక్టోబర్ 11 వ తేదీ ఆదివారం శ్రీ బాలత్రిపుర సుందరీ దేవి అవతారం, ఉభయ దాతలు పొదిలి శశిభూషన్, లక్ష్మి దంపతులు. ఆదివారం రాత్రి గజ వాహన సేవ జరుగుతుంది. 12 వ తేదీ సోమవారం శ్రీ కాత్యాయనీ దేవి అలంకారం, ఉభయ దాతలు శ్రీదివ్య, వైష్ణవి, కార్తీక్ రెడ్డి, మిట్టపల్లి వినోద్ రెడ్డి, మాధవి తదితరులు, రాత్రి వ్యాళీ వాహన సేవ జరుగుతుంది. 13 వ తేదీ మంగళవారం శ్రీ మహాగౌరీ దేవి అలంకారం. ఉభయదాతలు పాదర్తి వెంకటేశ్వరరావు, అలివేలు మంగతాయారమ్మ, రాత్రి చిలుక వాన సేవ జరుగుతుంది. 14 వ తేదీ బుధవారం శ్రీ అన్నపూర్ణా దేవి అలంకారం, ఉభయదాతలు పూనూరు మురళీధర్ రెడ్డి, రమా దేవి, బండారు వెంకట ప్రవీణ్ కుమార్ రెడ్డి, సాయి లక్ష్మి, మోనిక, రాత్రి నందువాహన సేవ, 15 వ తేదీ గురువారం శ్రీ మహాలక్ష్మీ దేవి అలంకారం, ఉభయ దాతలు పుదుకోట రత్నసింగ్, హంస, రాత్రి అశ్వ వాహన సేవ జరుగుతుంది. 16 వ తేదీ శుక్రవారం శ్రీ రాజ రాజేశ్వరీ దేవి అలంకారం, ఉభయ దాతలు హరిశేఖర రెడ్డి, కళ్యాణి, రాత్రి శేషవాహన సేవ జరుగుతుంది. పరివార దేవతలకు కుంకుమర్చన ఉంటుంది. 17 వ తేదీ శనివారం శ్రీ సరస్వతీ దేవి అలంకారం, ఉభయదాతలు సూరే శ్రీనివాసుల రెడ్డి, శ్రేదేవి. రాత్రి హంస వాహన సేవ జరుగుతుంది. 18 వ తేదీ ఆదివారం శ్రీ దుర్గా దేవి అలంకారం. (దుర్గాష్టమి), ఉభయ దాతలు కేతిరెడ్డి జగదీశ్వర రెడ్డి, లత దంపతులు, రాత్రి పులి వాహన సేవ. 19 వ తేదీ సోమవారం శ్రీ మహిషాసుర మర్దనీ దేవి, (మహర్నవమి),ఉభయ దాతలు రాత్రి సింహవాహన సేవ జరుగుతుంది. 20 వ తేదీ మంగళవారం శ్రీ కాలుగోళ శంభవీ దేవి అలంకారం, ఉభయ దాతలు నార్త్ జనతా భక్తులు. (విజయ దశమి), రాత్రి గజవాహన సేవ జరుగుతాయని భక్తులు అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కావలసిందిగా కోరుతున్నారు.

# ఈ నెల 3 న నిడదవోలులో
# డా. వేదవ్యాస ఆరాధన కార్యక్రమం

వేదిక : శ్రీ షిర్డీ సాయి మందిరం. నిడదవోలు.



నిడదవోలు శ్రీ వార్త ప్రత్యేక ప్రతినిధి భారతీయ సంస్కృతి సముద్ధరణ సంస్థ యోగమిత్ర మండలి ( యు.ఎస్.సి.ఇ. ఎఫ్. ఐ.) రాజ మహేంద్రవరం, నిడదవోలులో డా. వేద వ్యాస గురుదేవుల ఆరాధన. (డా. ఎక్కిరాల వేదవ్యాస వారి సంస్మరణ సభ) ఈ నెల 3 వ తేదీ శనివారం ఉదయం 10 గంటల నుండి నిడదవోలు శ్రీ షిర్డీ సాయిబాబా మందిరం వద్ద నిర్వహిస్తన్నట్లు ఆహ్వాన కమిటీ తెలిపింది. ఈ కార్యక్రమంలో సభ సంచాలకులు సీనియర్ న్యాయవాది, అధ్యాపకులు, కార్యదర్శి యోగమిత్ర మండలి, విశిష్ట అతిధులు శ్రీమాన్ డా.వాడ్రెవు సుందర రావు (ప్రచార్య, ప్రయుక్త, “నంది “ పురస్కార గ్రహీత), బ్రహ్మశ్రీ అనంత కృష్ణ సురేష్ శాస్త్రి ( శ్రీ దత్తసాయి పీఠం నిడదవోలు), శ్రీమాన్ పొన్నా కృష్ణ బాబు (తెలుగు పండితులు, సిద్ధాంతి), శ్రీమాన్ మల్లెల కృష్ణ మూర్తి (తెలుగు పండితులు)పాల్గొంటారు.

# ఆర్థిక అసమానతలు లేని సమాజమే
# కూటమి ప్రభుత్వ లక్ష్యం - గొర్రెపాటి గోపీచంద్



కృష్ణాజిల్లా శ్రీ వార్త న్యూస్ కేవలం సంక్షేమ పథకాలు, పింఛన్లు అందించడమే కాకుండా ఆర్థిక అసమానతలు లేని సమాజాన్ని నిర్మించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గొర్రెపాటి గోపీచంద్ అన్నారు.మచిలీపట్నం నగర కార్పొరేషన్ 45వ డివిజన్ నందు నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్, 45వ డివిజన్ టీడీపీ ఇన్చార్జి పి.వి. ఫణి కుమార్, డివిజన్ సచివాలయ సిబ్బందితో కలిసి ఆయన పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేసి, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజాసేవలో 2.0తో పేదరిక నిర్మూలన:ఈ సందర్భంగా గోపీచంద్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికీ స్థిరమైన జీవనోపాధి కల్పించి, కడు పేదరికాన్ని నిర్మూలించడంతో పాటు ఆర్థిక అసమానతలు లేని సమాజ నిర్మాణమే “ప్రజాసేవలో 2.0” కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. ప్రభుత్వంతో పాటు ఆర్థికంగా స్థిరపడిన వారు, వివిధ రంగాల్లో అభివృద్ధి చెందిన వ్యక్తులు కూడా ప్రజాసేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.డివిజన్ లో మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలసౌరి సహాయ సహకారాలతో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మురాల నాగేంద్రరావు, రాంబాబు, విజయ్, మెట్టు సూరిబాబు తదితరులు, డివిజన్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# “స్వచ్ఛతా హీ సేవా” - పచ్చదనం, పరిశుభ్రతతో ఆరోగ్య పరిరక్షణకు పిలుపు.... మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ కె. నాగరాజు



మచిలీపట్నం శ్రీవార్త న్యూస్ పచ్చదనం, పరిశుభ్రతతోనే మన ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, ప్రతిరోజూ ఒక గంట మన చుట్టుపక్కల పరిసరాల పరిశుభ్రత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ కె. నాగరాజు పిలుపునిచ్చారు.స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా మచిలీపట్నం నగర కార్పొరేషన్ 45వ డివిజన్ నందు శానిటేషన్ సిబ్బంది, ఆదిత్య డిగ్రీ కాలేజీ విద్యార్థులతో కలిసి బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్, డివిజన్ టీడీపీ ఇన్చార్జి పి.వి. ఫణి కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ప్లాస్టిక్ వాడకం ప్రమాదకరం హెల్త్ ఆఫీసర్ హెచ్చరిక:ముఖ్య అతిథిగా హాజరైన అసిస్టెంట్ కమిషనర్ నాగరాజు మాట్లాడుతూ, ఆరోగ్యవంతమైన, ఆహ్లాదకరమైన వాతావరణం కోసం పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు.మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ ఏ. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, ప్లాస్టిక్ వాడకం ప్రమాదకరమని హెచ్చరించారు. టీ స్టాళ్లలో ప్లాస్టిక్ కవర్లలో వేడి వేడి టీ, కాఫీలు తాగడం వల్ల ప్లాస్టిక్ కరిగి శరీరంలోకి వెళ్లి క్యాన్సర్ కు దారితీస్తుందన్నారు.తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి శానిటేషన్ సిబ్బందికి అందజేయాలని, రోడ్ల పక్కన, ఖాళీ స్థలాల్లో, డ్రైనేజీల్లో చెత్త, ప్లాస్టిక్ కవర్లు వేయడం వల్ల దోమలు పెరిగి అంటువ్యాధులు వస్తాయని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో 45వ డివిజన్ శానిటేషన్ సెక్రెటరీ మాచవరపు మానస, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు బి. శివప్రసాద్, ఏ. మహేష్, బత్రాజు రామశేఖర్, శానిటేషన్ సిబ్బంది, ఆదిత్య డిగ్రీ కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు.

Pulisher,Owner and Editor kureti satish, printed by Teja cards and stationery ground floor 26-25-2durgi vari veedhi,opp Inox theater Gandhi nagar Vijayawada ,Andra Pradesh 520003.PRGS Nembar: APTEL/26/A4813, Editor: kureti satish,cell number:9866640784,H. No:21-651a,near Suvarna Kalyana mandapam,parasupeta machilipatnam Krishna Distric, Andra Pradesh.521001